## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 సంచిక:194 శనివారం ఫిబ్రవరి 7, 2026 ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి పేజీలు:08 వెల.రూ. 2.00


## ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు..

**ప్రశాంత్ కిషోర్‌కు సుప్రీం చురకలు**



ప్రశాంత్ కిశోర్ కు చెందిన జన్ సురాజ్ పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గతేడాది బిహార్‌లో జరిగిన ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చురకలంటించారు. ఇప్పుడు ఈ న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు.అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిశోర్ పార్టీ.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది.

2లో..

# ఇంటర్నెట్ చీప్ అని..

## సమయం వృథా చేసుకోకండి: విద్యార్థులతో మోదీ



పరీక్షల ముందు ఒత్తిడిలో ఉండే విద్యార్థుల్లో సరికొత్త ఉత్సహాన్ని నింపేలా పరీక్షాపే చర్చా కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారితో మాట్లాడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. ఆ సందర్భంగా వారు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను శుక్రవారం మోదీ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. "పరీక్షలను సానుకూలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడం గురించి విద్యార్థులతో అద్భుతమైన చర్చ జరిగింది" అని రాసుకొచ్చారు. అలాగే ఈ వీడియోను అందరూ చూడాలని సూచించారు.

2లో..

## చైనాకు వెళ్తున్న నౌక..
## మర్చంట్ నేవీ అధికారి అదృశ్యం..!



మారిషస్ సమీపంలో ఓ నౌకలో విధుల్లో ఉన్న భారత్‌కు చెందిన మర్చంట్ నేవీ అధికారి అదృశ్యమయ్యారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఆ అధికారిని ఒడిశాకు చెందిన సార్థక్ మహాపాత్రోగా గుర్తించారు. బాధితుడి కుటుంబసభ్యులు పేర్కొన్న వివరాల ప్రకారం.. గతేడాది జులైలో ఒక ప్రైవేట్ షిప్పింగ్ కంపెనీలో సార్థక్ ఉద్యోగంలో చేరారు.

2లో..

## 800 మంది మిస్సింగ్ వార్తలు..
## స్పందించిన ఢిల్లీ పోలీసులు

దిల్లీలో 800 మందికి పైగా మిస్ అయ్యారంటూ ఆంగ్ల మీడియాలో పెద్దఎత్తున కథనాలు వచ్చాయి . 15 రోజుల వ్యవధిలోనే వారంతా అదృశ్యమయ్యారని వాటి సారాంశం. ఆ వార్తలపై తాజాగా దిల్లీ పోలీసులు స్పందించారు. "దిల్లీలో వ్యక్తులు తప్పిపోతున్నారనే వార్తలకు పెయిడ్ ప్రమోషన్స్ కారణమని మేం గుర్తించాం.



2లో..

# జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

- పన్నుల భారం మోపినోళ్లకు ఓటెద్దామా చెప్పండి
- కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకుల బాగుపడతాయి
- మున్సిపల్ ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు



2లో..

# హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు



**మహానగరం ప్రపంచంలో మేటి నగరాలతో పోటీ పడుతుంది**
**27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం**
**ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో 12,500 కోట్లు, నగర పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు.హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు. ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారం యాక్టివ్‌గా లేదు: కవిత



హైదరాబాద్: బీసీల అంశంలో బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ చిత్తశుద్ధితో వ్యవహరించలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేయాలో.. వద్దో.. బీసీలు ఆలోచించుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో కవిత మాట్లాడారు. పెద్ద నాయకులు బీఆర్ఎస్ పార్టీని గాలికి వదిలేశారా? అని ప్రశ్నించారు.

2లో..

## శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో అపవిత్రం చేశారు

- జగన్ పాలనలో అడుగడుగునా కల్తీ రాజ్యమేలింది
- భక్తుల మనోభావాలను వైకాపా దారుణంగా దెబ్బతీసింది
- ప్రసాదంలో రసాయనాలు, జంతువుల కొవ్వు వాడినట్లు నివేదికలు
- టీటీడీ టెండర్ నిబంధనలను తమకు నచ్చినట్లు మార్చుకున్నారు




2లో..

## ఆరు రోజులుగా హడలెత్తించిన పెద్దపులి ఎట్టకేలకు చిక్కింది



కడియం: ఆరు రోజులుగా స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన పెద్దపులి ఎట్టకేలకు చిక్కింది. తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలంలోని కూర్మాపురంలో అటవీ సిబ్బందికి పెద్ద పులి చుక్కలు చూపించింది. శుక్రవారం ఉదయం కూర్మాపురంలోని పాడుబడిన ఇంట్లో పులి గాండ్రింపులు వినిపిస్తున్నట్లు స్థానికులు చెప్పడంతో అటవీ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. పులిని బంధించేందుకు నిపుణులు, అటవీశాఖ సిబ్బంది తుపాకీలో మత్తు ఇంజక్షన్ లోడ్ చేసి షూట్ చేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో అది బెదిరిపోయి పాడుబడిన ఇంటి నుంచి సమీపంలోని పొలాల్లోకి వెళ్లింది. పెద్ద పులి సంచారం, గాండ్రింపులతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఎట్టకేలకు సాయంత్రానికి కొత్త చెరువు వద్ద.. మత్తు ఇంజక్షన్‌తో షూట్ చేసి పులిని బంధించారు.

## హిందూ ధర్మంపై దాడి జరిగితే హిందువులంతా గొంతెత్తాలి: పవన్



అమరావతి: మన హిందూ ధర్మాన్ని మనమే రక్షించుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి భక్తుడికీ ధర్మాన్ని కాపాడే బాధ్యత ఉందని 'ఎక్స్'లో పోస్టు చేశారు.
"దేవుళ్లను ఎవరైనా అవమానిస్తే హిందువులు వ్యక్తిగతంగానే బాధపడతారు. ఎవరు చేసిన కర్మ వారే అనుభవిస్తారని భావిస్తారు. హిందువుల్లో ఈ ఉదాసీన వైఖరి మారాలి. కుల, ప్రాంత, భాష విభేదాలున్నా హిందూ ధర్మం ఒక్కటే. హిందూ ధర్మంపై దాడి జరిగితే హిందువులంతా గొంతెత్తాలి. మన ధర్మాన్ని మనమే రక్షించుకోవాలి. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడం ఎవరికీ వ్యతిరేకం కాదు" అని పవన్ సంచలన ట్వీట్ చేశారు.

## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి
## కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు



2లో..

# ముళ్ళ పొదల తొలగింపు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 6:**



భీమారం మండలంలోని కాజిపల్లి గ్రామపంచాయతీలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను ట్రాక్టర్ సహాయంతో తొలగించినట్టు కాజీపల్లి సర్పంచ్ కొండ శ్యామల – చంద్రశేఖర్ తెలిపారు, సర్పంచ్ కొండ శ్యామల –చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన రహదారి పై రాకపోకలు సాగిస్తున్న సమయంలో రోడ్డు ప్రక్కన ఉన్న ముళ్ళ పొదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి తొలగిస్తున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దయ్యాల లక్ష్మి –కుమారస్వామి , స్థానిక నాయకులు పాల్గొన్నారు

# పార్కింగ్ తప్పనిసరి - లేనిపక్షంలో కేసులు -- ఎస్ఐ సురేష్

**- బయ్యారం క్రాస్ రోడ్డు వర్తకులు పార్కింగ్ జాగ్రత్తలు చేపట్టాలి.**

**- వ్యాపారస్తులు రహదారిపై ఉన్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించాలి.**

**పినపాక, ఫిబ్రవరి 6,జన సముద్రం న్యూస్.**




పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ ప్రాంతంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో దుకాణాలు నిర్వహిస్తున్న వ్యాపారులు ఖచ్చితంగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని ఈ బయ్యారం ఎస్ఐ సురేష్ హెచ్చరించారు. పార్కింగ్ లేకుండా రహదారిపై వాహనాలు నిలిపితే, అలాగే రహదారిపై వ్యాపారాలు కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.గతంలో పోలీస్ శాఖ, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో రహదారి విస్తరణ పనులు చేపట్టామని, అయినప్పటికీ కొంతమంది మళ్లీ రహదారిపైకి వ్యాపారాలు ప్రారంభించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల ముప్పు పెరుగుతోందని ఎస్ఐ తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగితే సంబంధిత దుకాణదారులపైనే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రజల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఇప్పటికైనా పార్కింగ్ సదుపాయం లేని దుకాణదారులు తక్షణమే పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని, లేదంటే రెండు రోజుల్లో చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు.

అక్రమంగా వాహనాలు పార్క్ చేసిన వారిపై చలానాలు విధిస్తామని, అలాగే పార్కింగ్ లేకుండా వ్యాపారాలు నిర్వహించిన దుకాణదారులపైనా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో వర్తక సంఘం ప్రతినిధులు సైతం పోలీస్ సూచనలు పాటించి సహకరించాలని ఎస్ఐ సురేష్ విజ్ఞప్తి చేశారు. ప్రజల సౌకర్యం, రహదారి భద్రతే ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## వద్దిపేట,పూసుగుప్ప గ్రామాల మధ్యలో నూతనంగా నిర్మితమవుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



చర్ల మండలంలోని ఏజెన్సీ ప్రాంత వాసులకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించేందుకు వద్దిపేట,పూసుగుప్ప గ్రామాల మధ్యలో నాలుగు కోట్ల యాభై లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మితమవుతున్న బ్రిడ్జి పనులను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు.బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అక్కడ ఉన్న అధికారులకు సూచించారు.దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ను సందర్శించిన ఎస్పీ.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ ను సందర్శించి అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా,సైబర్ నేరాల పట్ల ప్రజలకు నిరంతరం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఎస్సై ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సై గణేష్,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారం యాక్టివ్‌గా లేదు: కవిత

మొదటి పేజీ తరువాయి

తమ రాజకీయ పార్టీ ఆవిర్భావానికి మంచి ముహూర్తం కోసం చూస్తున్నామని.. ఏర్పాటు ప్రక్రియ మూడు నెలల్లో పూర్తయ్యే అవకాశముందని ఈ సందర్భంగా కవిత తెలిపారు. “మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారం అంత యాక్టివ్‌గా లేదు. ఆ పార్టీ నేతలెవరూ కిందిస్థాయిలో క్రియాశీలంగా లేరు. కృష్ణార్జునులు రాష్ట్రమంతా ఎందుకు పర్యటించడం లేదు? అలా ప్రచారం చేయడం లేదంటే.. వారు రాష్ట్రస్థాయి నేతలు కారా?. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ తన విధానాన్ని స్పష్టంగా చెప్పలేదు. ఆ సామాజిక వర్గానికి వారు అనుకూలమా?, లేదా? అనేది వెల్లడించాలి. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ వేసిన మాధవరెడ్డికి ఆ పార్టీ టికెట్ ఎలా కేటాయిస్తుంది? బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలి. సబ్‌ప్లాన్‌కు నిధులు కేటాయించాలి. సీఎం రేవంత్ ఓ వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదు. నేను అసంబద్ధంగా మాట్లాడితే ప్రజలే ప్రశ్నిస్తారు. ఎవరు సమాధానాలు దాటవేస్తున్నారో వారు గమనిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదు” అని కవిత అన్నారు.

# శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో అపవిత్రం చేశారు

మొదటి పేజీ తరువాయి

గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలన రాష్ట్రానికి ఒక పీడకలని, అడుగడుగునా కల్తీకి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్ అయిన తిరుమల లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిని కల్తీ చేయడం ద్వారా వైకాపా ప్రభుత్వం మహా పాపానికి ఒడిగట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ జరగలేదని బుకాయిస్తున్న నాయకులకు ఆమె నాలుగు కీలక నివేదికలను సవాల్‌గా విసిరారు. 2022లోనే నెయ్యిలో పామాయిల్ కల్తీ జరిగిందని మైసూర్ రిపోర్ట్, ఎన్డీడీబీ నివేదిక ప్రకారం జంతువుల కొవ్వు ఉన్నట్లు తేలిందని స్పష్టం చేశారు. ప్రసాదానికి వాడింది నెయ్యి కాదు, రసాయనాల ముద్దని ఎన్డీఆర్ఐ నిర్ధారించిందని తెలిపారు.

వైకాపా హయాంలో వాడిన నెయ్యిలో 60 లక్షల కిలోల పామాయిల్, ఎసిటిక్ యాసిడ్, ఫుడ్ గ్రేడ్ కెమికల్స్ ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయని అనిత పేర్కొన్నారు. 254 కోట్ల స్కామ్ వెనుక వైవీ సుబ్బారెడ్డి పీఏ హస్తం ఉందని, 4.50 కోట్ల లావాదేవీలు జరిగాయని సిట్ నివేదికలు వెల్లడిస్తున్నాయని చెప్పారు. అయోధ్య రామాలయానికి కూడా ఈ కల్తీ లడ్డూలనే పంపడం సనాతన ధర్మానికి జరిగిన ఘోరమైన అపచారమని మండిపడ్డారు. భక్తులు పవిత్రంగా భావించే ప్రసాదంలో బాత్రూమ్ క్లీనర్లకు వాడే లబ్సా వంటి కెమికల్స్‌ను కలపడం దారుణమని ధ్వజమెత్తారు. తప్పు చేసిన వారు పశ్చాత్తాపం ప్రకటించాల్సింది పోయి, తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ పై నిందలు వేయడం సిగ్గుచేటని అన్నారు.

నెయ్యి కొనుగోలు ప్రక్రియలో గత ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడిందని అనిత వివరించారు. పాలతో సంబంధం లేని కంపెనీలకు టెండర్లు ఇచ్చారని, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు ఉండాలనే నిబంధనను తొలగించారని ఆరోపించారు. మూడు ఏళ్ల అనుభవం ఉండాలనే కండిషన్‌ను ఒకే ఏడాదికి తగ్గించి, టర్నోవర్ పరిమితిని 250 కోట్ల నుండి 150 కోట్లకు తగ్గించారని వెల్లడించారు. చివరకు ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికేషన్ నివేదికను కూడా పక్కన పెట్టారని విమర్శించారు. 2022లోనే కల్తీపై నివేదిక వచ్చినా అప్పటి పర్చేస్ కమిటీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. కల్తీ వస్తువులు దొరికితే యజమానిదే బాధ్యత అని, మరి టీటీడీలో జరిగిన ఈ అక్రమాలకు చైర్మన్ బాధ్యత వహించరా అని ప్రశ్నించారు.

తమ పాపాలు బయటపడతాయని తెలిసి ప్రజల దృష్టి మళ్లించడానికి వైకాపా నేతలు పరామర్శ యాత్రల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హోం మంత్రి విమర్శించారు. అనుమతి లేకుండా యాత్రలు చేస్తూ ట్రాఫిక్ జామ్ చేయడం వల్ల సామాన్యులు ఇబ్బంది పడుతున్నారని, అంబులెన్స్‌లు ఆగిపోయి ఎవరైనా ప్రాణాలు కోల్పోతే దానికి జగన్ మోహన్ రెడ్డిదే బాధ్యత అని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ప్రజలను ఇబ్బంది పెడితే కేసులు తప్పవని హెచ్చరించారు. దైవద్రోహానికి పాల్పడ్డారు కాబట్టే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు తగ్గించి బుద్ధి చెప్పారని, దేవుడితో పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదని ఆమె తెలిపారు.

# హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

మొదటి పేజీ తరువాయి

నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు.రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం కింద, 7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లై ఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోంది అన్నారు. హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పడమటి కారిడార్‌లో ఎఎ÷ఽ మరియు ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ ఓవర్లు నాలెడ్జ్ ఎకానమీకి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్టర్న్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఉత్తర భాగంలో ఆర్మీ ఆర్డినెన్స్ సెంటర్ సమీపంలోని ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లు ఏళ్లనాటి ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్టు వివరించారు. తూర్పు హైదరాబాద్‌లో టీకేఆర్ కాలేజ్, గాయత్రి నగర్, మండమల్లమ్మ జంక్షన్ వద్ద ఓవర్లు కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు రూ 416 కోట్లతో పనులు చేపట్టినట్టు తెలిపారు.దక్షిణ భాగంలో, వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను రూ .863 కోట్లతో చేపట్టినట్టు వివరించారు. ఇది నగరమంతటా జరుగుతున్న సమిష్టి ప్రయత్నం. ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. ఏ సముదాయాన్నీ మరిచిపోవడం లేదు అని తెలిపారు.ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్నాయి, లాజిస్టిక్స్‌ను మెరుగుపరుస్తున్నాయి, ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయి, భూవిలువలను పెంచుతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలు వంటి సాధారణ ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరుస్తున్నాయి అన్నారు.తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద, రాష్ట్ర అభివృద్ధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమిని కేంద్రంగా ఉంచుతోందనీ తెలిపారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో పాటు సాగాలన్న ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలిక విశ్వాసానికి ఇది ప్రతిబింబం అన్నారు.హైదరాబాద్ తెలంగాణకు ఉపాధి, ఆవిష్కరణలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతుంది, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తుంది అని భరోసా ఇచ్చారు. అందుకే 2047 వరకు దృష్టిలో ఉంచుకుని, వరదల భద్రత, వాతావరణ అనుకూలత కోసం ప్రత్యేకంగా లోతట్టు, వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడేల సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ఎ÷–లాన్‌ను సిద్ధం చేస్తున్నాం అన్నారు.దీర్ఘకాలిక ప్రణాళికలు, సంస్థాగత బలోపేతం, స్థిరమైన అభివృద్ధిపై మా ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్ ఇతర భారతీయ నగరాలతో మాత్రమే కాదు పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యత కోసం ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీపడుతోంది అన్నారు. పోటీలో విజయం సాధించాలంటే మూలధనం, సాంకేతికతతో పాటు ప్రజాసంస్థలపై నమ్మకం, సామాజిక సౌహార్దం, రాజకీయ స్థిరత్వం కూడా అవసరం, అదంతా అందించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన, మంచి పాలనతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల మార్గనిర్దేశరలో కలిసి హైదరాబాద్‌ను నిజంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుదాం అని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు.

# ఇంటర్నెట్ చీప్ అని

## సమయం వృథా చేసుకోకండి: విద్యార్థులతో మోదీ

మొదటి పేజీ తరువాయి

ఈ వీడియోలో మోదీ విద్యార్థులతో మాట్లాడుతూ.. “నేను ప్రధానిని అయ్యాను. కానీ పనితీరు గురించి ప్రజలు ఎన్నో విషయాలు చెప్తుంటారు. ఆ సలహాలు అన్నీ తీసుకోవాలి. కానీ అందులో మనకు సరిపోయేది ఎంచుకోవాలి. నేను కూడా కొన్ని సూచనలు తీసుకొని, పనిలో మార్పులు చేసుకున్నాను. నా విలువలను మాత్రం వదులుకోలేదు. చదువు, విశ్రాంతి, అలవాట్లు, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడంలో ఒక బ్యాలెన్స్ ఉండేలా చూసుకోవాలి. అదే ఎదుగుదలకు కీలకంగా మారుతుంది. ఆటలు ఆడటం అనేది ఒక నైపుణ్యం. వాటిని ఒక సరదాగా మాత్రమే చూడకండి. జూదం జోలికి వెళ్లకండి. బెట్టింగ్‌ల వంటి వాటికి వ్యతిరేకంగా మన దేశంలో చట్టాలు ఉన్నాయి. అలాగే గతం దగ్గరే ఆగిపోకుండా.. మీ ముందున్న దాన్ని చూసేందుకు ప్రయత్నించండి. ఇంకా చేయాల్సిన వాటి గురించి ఆలోచించండి. ఇంటర్నెట్ తక్కువ ధరకే లభిస్తుందని సమయం వృథా చేసుకోకండి. పరీక్షలను పండుగలా చేసుకోవాలి.. మీతో మీరు పోటీపడాలి” అంటూ పలు సూచనలు చేశారు. ప్రతిఒక్కరి ఆలోచనా విధానానికి తేడా ఉంటుందని గుజరాత్ విద్యార్థి సాన్య అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ఈసారి పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పాల్గొనేందుకు 4.5 కోట్ల మంది నమోదయ్యారు.

# ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు..

మొదటి పేజీ తరువాయి

ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గెలిచిన కూటమి సభ్యులు ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి.. ఒక్కో మహిళకు రూ.10వేలు పంపిణీ చేశారని జన్ సురాజ్ పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ క్రమంలో కూటమి గెలుపు చెల్లదని ప్రకటించాలని ఆ పార్టీ కోరింది. అయితే జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది.

కరవు భత్యం ఉద్యోగుల హక్కు

ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. ‘మేము ఇలాంటి నోటీసులు జారీ చేయలేం. ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి.. మొత్తం ఫలితాన్ని పక్కన పెట్టాలని మీరు కోరుతున్నారు. ఇలాంటి అంశాలపై రాజకీయ పార్టీలు కాకుండా.. సామాన్యులు కోర్టుకు రావడాన్ని మేం స్వాగతిస్తాం. ఒకవేళ.. మీ పార్టీ అధికారంలోకి వచ్చినా మీరూ అదే చేస్తారు’ అని వ్యాఖ్యానించారు. ఇంకా ఏమైనా ఫిర్యాదులు ఉంటే బిహార్ హైకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది. అతడు ప్రయాణిస్తున్న నౌక సింగపూర్ నుంచి చైనాకు తిరిగివస్తోంది. ఫిబ్రవరి 2న తల్లిదండ్రులు, స్నేహితులతో అతడు వీడియో కాల్‌లో మాట్లాడాడు. తర్వాత రోజు అతడిని సంప్రదించేందుకు బాధితుడి తల్లి ప్రయత్నించగా సాధ్యపడలేదు. సార్థక్ కన్పించడం లేదని ఆ తర్వాత షిప్పింగ్ కంపెనీ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చింది. అతడి కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ ఘటనపై బాధితుడి తల్లి స్పందిస్తూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకుని, తమ కుమారుడిని త్వరగా ఇంటికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని కేంద్రంలోని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని రాష్ట్ర ప్రభుత్వ అధికార వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై త్వరగా విచారణ ప్రారంభించాలని కోరినట్లు వెల్లడించాయి. ఇక, సార్థక్ ఫిబ్రవరి 3న తన క్యాబిన్‌లోకి వెళ్లినట్లు రికార్డుల్లో ఉందని కంపెనీ అధికారులు తెలిపారు. నౌక మొత్తం గాలించినా అతడి ఆచూకీ తెలియరాలేదన్నారు. సముద్ర ప్రాంతంలో తనిఖీలు ప్రారంభించామన్నారు.

# 800 మంది మిస్సింగ్ వార్తలు.. స్పందించిన దిల్లీ పోలీసులు

మొదటి పేజీ తరువాయి

స్వార్థ ప్రయోజనాల కోసం చేసే ఇలాంటి ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోను సహించబోం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం” అని పోలీసులు ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు.గత ఏడాదితో పోలిస్తే.. కనిపించకుండా పోయినవారి సంఖ్యలో ఎలాంటి పెరుగుదల లేదని పేర్కొన్నారు. 2026లో నమోదైన కేసుల సంఖ్యలో తగ్గుదల కనిపించిందని చెప్పారు. అలాగే తప్పుడు వార్తల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కానీ తాజా గణాంకాలను మాత్రం వెల్లడించలేదు. దిల్లీ పోలీసు విభాగం డేటాను ఉటంకిస్తూ కొన్ని జాతీయ మీడియాల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ ఏడాది జనవరి 1 నుంచి 15 మధ్యలో సగటున రోజుకు 54 మంది కనిపించకుండా పోయారని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ లెక్కన 800 మందికిపైగా మిస్ అయ్యారని.. అందులో 509 మంది మహిళలు ఉన్నట్లు వెల్లడించాయి. కొంతమందిని గుర్తించినట్లు తెలిపాయి. దీనిపై ఆమ్‌ఆద్మీపార్టీ విమర్శలు చేసింది. తప్పిపోయిన వ్యక్తుల నగరంగా దిల్లీ మారిందని అధికార భాజపాను దుయ్యబట్టింది. భాజపా ఈ విమర్శలను తోసిపుచ్చింది.

# జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

:కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీా మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపామని చెప్పారు. కానీ కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు.

# చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 6 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల కేసులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.తనిఖీల్లో భాగంగా ఓపీ విభాగం, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్, మందుల గది, డయాలసిస్ కేంద్రం తదితర అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో ప్రస్తుతం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నట్లు సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు వివరించారు. రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలు, సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.అటెండెన్స్ రిజిస్టర్లు, ఓపీ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరుపై సమీక్ష నిర్వహించారు. విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును కూడా పరిశీలించారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి



అవసరమైన మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. జ్వరం, జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రోగులకు సూచించారు. అలాగే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఆరోగ్య కేంద్రంలో మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందుల కోసం ఒక నెల ముందుగానే మెడిసిన్ ఇండెంట్ సమర్పించాలని మెడికల్ ఆఫీసర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు.అదేవిధంగా ఆసుపత్రి



పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన అన్నారు.ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, కల్పించవలసిన వసతులపై సమగ్ర నివేదిక అందించాలని, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయి వర్ధన్, వైద్యులు కాంత్, రవికుమార్, నర్సులు, ఫార్మసిస్ట్‌తో పాటు విధుల్లో ఉన్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యత......

**●సరాపు ప్రభాకర్.ఇందిరా దంపతులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపి మొక్కను బహూకరించిన**

**●హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు. దైద వెంకన్న..**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 6**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పాత కలెక్టర్ ఆఫీసులో ఉన్న జిల్లా ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో

పశు వర్దకశాఖలో వెటర్నరీగా ఉద్యోగం చేసి



నేడు పదవీ విరమణ పొందిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి మందర మొక్కను బహుకరించిన ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.

**వెంకన్న మాట్లాడుతూ....**

ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందాల్సిందేనని అన్నారు.ఒక పర్యావరణ వేతగా రాబోయే భావితరాల కోసం మొక్కలు నాటుతూనే.ఇలాంటి కార్యక్రమాలల్లో కూడా మొక్కలు ఇచ్చే ఒక సంప్రదాయాన్ని పాటించి మొక్కలు ఇస్తున్నాను ఎందుకంటే ఒక పక్కన సర్వేలు రాబోయే రోజు లల్లో తాగు నీరు దొరికే పరిస్థితి లేదని చెపుతున్నారు వీటి నుంచి మనవులమైన మన మందరం ఏదో ఒక సందర్భంలో కాకుండా ఒక నిరంతర ప్రక్రియగా మొక్కల నాటితే సకాలంలో వర్షాలు కురుస్తాయి దీని వల్ల భూగర్భ జలాల సమస్య నుంచి మనలని మనం.తరువాతా తరం వారికి కూడా నీరు అందించిన వరంగా చిరస్థాయిగా నిలిచిపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా జిల్లా అధికారి. బి. కిరణ్ కుమార్.విశిష్ట అతిథి టీఎన్జీవో. జిల్లా అధ్యక్షులు వడ్డేబోయిన శ్రీనివాస్.బింగి సురేష్ వివిధ వెటర్నరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె -- టీఎన్‌టీయూసీ పిలుపు.

కార్పొరేట్ మతతత్వ శక్తులు భారత కార్మిక వర్గంపై సాగిస్తున్న దాడులకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు కలిసి ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించేందుకు సిద్ధం కావాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి పిలుపునిచ్చారు

హుజూర్‌నగర్‌లో టీఎన్‌టీయూసీ అనుబంధ కార్మిక నాయకులతో నిర్వహించిన విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఇది 8వ దేశవ్యాప్త సమ్మె అని తెలిపారు. ప్రతి పరిశ్రమ, ఫ్యాక్టరీ, కార్యాలయం, వ్యవసాయ క్షేత్రం, ప్రతి ఇంట్లో ఈ సమ్మెను విజయవంతం చేయాల్సిన బాధ్యత శ్రమజీవులపై ఉందన్నారు.

సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను అమలు చేస్తూ కార్మికులు గతంలో సాధించుకున్న హక్కులను హరించుతోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి సంఘం పెట్టుకునే హక్కు, ఉమ్మడి బేరసారాల హక్కును తొలగించారని, 8 గంటల



పనిదినాన్ని రద్దు చేసి పని గంటలు పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు :**

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

స్కీం వర్కర్లకు (అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం తదితరులు) కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలి

ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ బెనిఫిట్లు అమలు చేయాలి

ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకాన్ని నిలిపివేయాలి

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి ప్రభుత్వమే కార్మికుల జీతాలు చెల్లించాలి

ఈ డిమాండ్ల సాధన కోసం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని, ప్రతి కార్మికుడు, శ్రమజీవి, రైతు, స్కీం వర్కర్, వ్యవసాయ కూలీ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నాయకులు వెంకన్న, రామయ్య, స్వరూప, భవాని, లింగమ్మ, అజార్, నాగరాజు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పెద్దల సమక్షంలో సొంతగూటికి చేరిన ఉబ్బనపల్లి ప్రసాద్

**●సేవ చేసిన చోట ఫలితం దక్కని కారణంతో..**

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి ఫిబ్రవరి: 06**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సుజాతనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ పెద్దల సమక్షంలో సొంత గూటికి చేరిన ఉబ్బనపల్లి ప్రసాద్ తను సేవా చేసిన పార్టీలో ఫలితం దక్కని కారణంతో జెండాలు మోసినచోట విలువలు లేక తన సొంత గూటికి చేరారు ఈ సందర్భంగా చింతలపూడి రాజశేఖర్ లింగం పిచ్చి రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ప్రసాద్ మాట్లాడుతూ తాను ఎక్కడున్నా ఎవరితో



ఉన్న నిజాయితీ నిబద్ధతతో క్రమశిక్షణతో నమ్ముకున్న నాయకుడితో పని చేశానని అలాగే నా సొంత గూడు అయినా కాంగ్రెస్ పార్టీ నా చిన్నతనం నుండి మా నాన్న ఉబ్బనపల్లి లాలయ్య కాంగ్రెస్ పార్టీకి లో ఎన్నో మరువలేని సేవలు చేశారని అది సొంతగూటికి మరల తిరిగి వచ్చిన నేను కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు నాయకులు రాజశేఖర్ పిచ్చి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు పార్టీ జెండా ఏనాడు అన్యాయం చేయదని జెండా నీడన చేరిన వారిని కన్న బిడ్డలు లా చూసుకుంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గురజాల సీతయ్య పెద్ద మల్ల భద్రయ్య మడిపల్లి శ్రీనివాస్ ఎస్.కె ఆబిద్ మొగలా సాహెబ్ అల్లా బక్స్ సాదుల నరసింహారావు ఎస్.కె అజ్మత్ భాష

# బయ్యారం మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ ల ఫోరం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 6**

మహబూబాబాద్ జిల్లా

బయ్యారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చింత ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీడీవో దీపికా ఎంఆర్ఓ నాగరాజు ,గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ , సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి గార్లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి మండలంలోని కొన్ని సమస్యలను వారికి విన్నవించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు దరావత్ శివాజీ, ప్రధాన కార్యదర్శి వజ్జ భద్రయ్య, సర్పంచులు:బొల్లి జయంతివెంకటకృష్ణ జగ్గుతండ,కాయం వరలక్ష్మీ కోటగడ్డ, వర్స దీపప్రకాష్ దొర నామాలపాడు, కొర్స సుమలతనరేష్ కొత్తగూడెం, గూగులోత్ శాంతికిషన్ నాయక్ బయ్యారం, యాలం రేవతి కాచనపల్లి,బొర్రా కృష్ణ వెంకటాపురం, సొలం బాలకృష్ణ నారాయణపురం,హలవత్ నీలమ్మబాలు



కంబాలపల్లి, బిజ్జా సాంబయ్య మెట్లతిమ్మాపురం,సవలం కృష్ణకుమారి ఇసుకమేది, భూక్య కవితశ్రీను మిర్యాలపెంట, గూగులోత్ లలితమహేష్ గౌరారం,అజ్మీరా దేవుజా బాల్యతండ, ఎట్టి సరోజినీ ఇర్సులపురం తదితరులు పాల్గొన్నారు.

# 21 వార్డ్ లో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రుబీన బేగం ఖాజా పాషా

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 6**

మహబూబాబాద్ మున్సిపాలిటీ 21 వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రూబీనబేగం కాజపాషను చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 21 వార్డు ఓటర్లను రూబీనబీగం గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కోరుతున్నారు. నన్ను గెలిపిస్తే 21 వార్డులోని సమస్యలన్నీ డ్రైనేజీ, సైడ్ కాలువ, స్ట్రీట్ లైట్లు తదితర పనులను తక్షణమే చేస్తానని ఈ సందర్భంగా కోరారు. నన్ను మీ ఇంటి ఆడబిడ్డగా గుర్తించి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇందిరం ఇల్లు, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, అని ఇందిరమ్మ రాజ్యం అంటే



సంక్షేమ పథకాలు ఇచ్చే రాజ్యం. ఈ కార్యక్రమంలో ఎండి వాహెద్,ఎండి అఖిల్,రబ్బాని, చౌకత్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# వల్భాపుర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 06(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపుర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత, ఉప సర్పంచ్ అంబాల అనిల్ కుమార్ శుక్రవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వారు పరిశీలించారు. భోజనం నాణ్యత, శుభ్రత, విద్యార్థులకు సరిపడా ఆహారం అందుతున్నదా అనే అంశాలపై వారు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని పాఠశాల నిర్వాహకులకు వారు సూచించారు.



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లింగం పుష్పావతి కి ప్రచారంలో

**స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తపరిచిన ఓటరు**

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి: 06**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం పరిధిలో సుజాతనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 22వ వార్డు లో సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లింగం పుష్పవతి అభ్యర్థికి స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తపరిచిన ఓటరు జయ స్వీట్స్ ఓనర్ వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి బాటలో కాంగ్రెస్ పార్టీ ముందుంటూ ప్రతి పేదవాడికి నేస్తంగా హస్తం గుర్తు ఉంటుందని అభ్యర్థికి



నాయకులకు స్వీట్లు పంచడం తనకు ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు

# 21 వ వార్డులో కారు జోరుకి చేయి గుర్తు విలవిల

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 6**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో మున్సిపాలిటీ 21 వ వార్డు కౌన్సిలర్గా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జరీనా బేగం జాకీర్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జరిన బేగం జాకిర్ ఈ సందర్భంగా 21 వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జరీనా బేగం జాకీర్ ఓటు వేసి గెలిపిస్తే 21 వార్డులోని సమస్యలు పార్టీలకతీతంగా అభివృద్ధి కోసం పాటుపడతానని మీ ఆడబిడ్డగా ఆశీర్వదించి నన్ను ఓటు వేసి గెలిపించాలి. వార్డులో ఉన్న సమస్యలు సైడ్ కాలవలు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు,మోడల్ స్ట్రీట్



గా మారుస్తానని మనస్ఫూర్తిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను. ఈ కార్యక్రమంలో బి సబీర్, జె గోపి, మమ్మద్ రియాజ్, ఏ పుల్లయ్య, నవాజ్, ఇస్మాయిల్, మోయిన్, అబ్రు .ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ అజిత్ పవార్ చితాభస్మం దివ్య క్షేత్రం భద్రాద్రి పున్య గోదావరి లోనిమజ్జనం.

**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 6 బ్యూరో చీప్ టెంపుల్టౌన్ భద్రాచలం**

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ విమాన ప్రమాదంలో మృతి చెందిన అజిత్ ప వార్ చితా భస్మాన్ని దివ్య క్షేత్రం లో ప్రవహిస్తున్న పవిత్ర గోదావరి పున్య నదిలో శు క్రవారం నాడు ఎన్సిపి (ఎన్ డి ఏ) ఢిల్లీ నేత శ్రీ అజిత్ దేవ్ శర్మ చితాభస్మానికి పూజా దికాలు నిర్వహించి పుణ్య గోదావరి నదిలో చితాభష్మం నిమజ్జనం చేశారు. తెలంగాణ ఎన్సిపిరాష్ట్ర అధ్యక్షులు మధు యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు వెంటరాగా స్వర్గీయ అజిత్ పవార్ కు ఘన నివాళులు సమర్పించారు.

అజీత్ పవార్ అమర్ రహేఅంటూ నినదించారు.



# మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి,

●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 6, 2026:



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె.గంగాధర్, జిల్లా విద్యాధికారి యాదయ్య లతో కలిసి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల, జిల్లాలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఒక బృందానికి 1 పి.ఓ., 1 ఎ.పి.ఓ., 3 ఓ.పి.ఓ. ల చొప్పున బెల్లంపల్లి మున్సిపాలిటీకి 68 బృందాలు, చెన్నూరు మున్సిపాలిటీకి 36 బృందాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి 45 బృందాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి 30 బృందాలు, మంచిర్యాల నగరపాలక సంస్థకు 265 బృందాలు రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన స్థానాలలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం బెల్లంపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో, చెన్నూర్ లో మున్సిపల్ కార్యాలయంలో, లక్షెట్టిపేటలో మున్సిపల్ కార్యాలయంలో, క్యాతనపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో, మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 8, 9 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగం కోసం ఫారం 12, ఓటరు ఎపిక్ కార్డ్ తీసుకువెళ్లవలసి ఉంటుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను బానిసలుగా మార్చేందుకే లేబర్ కోడులు : రాష్ట్ర కార్యదర్శి బి. మధు.

మణుగూరు, ఫిబ్రవరి 6, జన సముద్రం న్యూస్.

– ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులు కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను హరించి వారిని కట్టుబానిసలుగా మార్చే విధంగా ఉన్నాయని సీఐటియు రాష్ట్ర కార్యదర్శి బి. మధు విమర్శించారు. లేబర్ కోడులకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చారు. మణుగూరు ఏరియా పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను కలుసుకొని సమ్మె ప్రచారాన్ని నిర్వహించిన బి. మధు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తీసుకొచ్చిన లేబర్ కోడుల వల్ల పనిగంటలను 8 నుంచి 12 గంటలకు పెంచే అవకాశం కల్పించారని, అదనపు గంటలకు ఓవర్‌టైమ్ రద్దు చేయడంతో కార్మికుల శ్రమ దోపిడీకి గురవుతోందని అన్నారు. 50 మందికంటే తక్కువ కార్మికులు ఉన్న కాంట్రాక్టర్లకు లైసెన్స్ అవసరం లేకుండా చేయడం వల్ల కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

పాత చట్టాల ప్రకారం కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వకపోతే ప్రిన్సిపల్ ఎంప్లాయర్ లేదా ప్రభుత్వంపై బాధ్యత ఉండేదని, కొత్త లేబర్ కోడుల్లో ఆ బాధ్యతను తొలగించడంతో యాజమాన్యాలు జీతాలు ఎగ్గొట్టే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. దీంతో కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి “పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టుగా” మారిందని అన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత కోసం ఫిబ్రవరి 12 సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనాలని సీఐటియు విజ్ఞప్తి చేసింది. సమ్మె ప్రచార కార్యక్రమంలో సీఐటియు జిల్లా అధ్యక్షులు కే. బ్రహ్మాచారి, పినపాక నియోజకవర్గ కన్వీనర్ గద్దల శ్రీను, మణుగూరు మండల కన్వీనర్ కొడిశాల రాములు, సీఐటియు నాయకులు సత్రం పల్లి సాంబశివరావు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సాయి సుమన్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు ఇమాంబి హతిరామ్, భీమయ్య, శ్రీవాణి, గట్టమ్మ, అమృతరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి : కలెక్టర్ జితేష్.వి.పాటిల్

●ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత అన్ని రంగాల్లో ముందుండేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది. ఎస్పీ రోహిత్ రాజు.

●చర్ల మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీడా మైదానంలో సిఎం కప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్,ఎస్పీ.

జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:





చర్ల మండలం పూజారి గూడెం శివార్లలో ఎస్పీ ఏ స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల సహకారంతో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమైన క్రీడా మైదానంలో సిఎం కప్ ప్రారంభోత్సవానికి శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.చర్ల మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో 75 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబడిన క్రీడామైదానంలో ఈ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.భద్రాచలం,దుమ్ముగూడెం,చర్ల మండలాల్లోని యువ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నారు.కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,అథ్లెటిక్స్, క్యారమ్స్,బ్యాడ్మింటన్ పోటీలలో భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఉత్సాహంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు.క్రీడల పట్ల మక్కువ ఉన్న ఏజెన్సీ ప్రాంత యువత తమ ప్రతిభను చాటుకోవడానికి ఈ క్రీడా పోటీలు మంచి అవకాశం అని తెలిపారు. ఇప్పటికే భద్రాచలం,దుమ్ముగూడెం,చర్ల మండలాల్లోని ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి,అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో తమ సత్తాను చాటుకుంటున్నారని,ఇంకా ఎంతో మంది క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.చర్ల సిఐ రాజు వర్మ కృషితోనే ఈ క్రీడామైదానం త్వరగా క్రీడాకారులకు అందుబాటులోకి వచ్చిందని, ఆయన కృషికి ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అన్ని రంగాల్లో రాణించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే మారుమూల గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని,ఇక ముందు కూడా ఏజెన్సీ ప్రాంతవాసుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను అందించడంలో ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో చర్ల సీఐ రాజువర్మ నిరంతర కృషితోనే ఈ మైదానం త్వరితగతిన మన ముందుకు వచ్చిందని తెలిపారు.భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరాలని కోరారు.ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ సెక్రటరీ పరందామయ్య రెడ్డి,చర్ల సిఐ రాజువర్మ,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మీ కష్టాన్ని నా భుజాన వేసుకుంటా ప్రతి ఇంటికి అండగా ఉంటా :. వార్డు సమస్యలను తీరుస్తా..

●సంజీవనగర్18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిట్టల బాలరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.. కోఆర్డినేటర్ పరమేశ్వర్ రెడ్డి

●గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం. ఇంచార్జ్ నూతి రమేష్ ముదిరాజ్ బోళ్ల శ్రీనివాస్

●వార్డ్ అభివృద్ధి కి కృషి చేస్తా... అభివృద్ధి నా ధ్యేయం ..

జన సముద్రం న్యూస్. ఫిబ్రవరి. 6 యాదాద్రి భువనగిరి జిల్లా



రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు భువనగిరి మున్సిపల్ పరిధిలోని బోనగిరి మున్సిపల్ కోఆర్డినేటర్ ఉప్పల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే మందమల్ల పరమేశ్వర్ రెడ్డి వార్డ్ ఇంచార్జ్ మాజీ ఎంపీపీ నూతి రమేష్ ముదిరాజ్ మాజీ వలిగొండ సర్పంచ్ బొల్ల శ్రీనివాస్ వారికి స్వాగతం పలికి చాలువతో ఘనంగా సన్మానించారు. 18వ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిట్టల బాలారాజు గెలిపించాలని ప్రచారంలో నిర్వహించారు. స్థానిక.కార్యకర్తలు,నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెయ్యి గుర్తుకు ఓటేసి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన భువనగిరి మున్సిపల్ కోఆర్డినేటర్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి నూతిన ముదిరాజ్ బోల్ల శ్రీనివాస్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడి పనిచేస్తోందని, పేదలు, మధ్యతరగతి వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం సాధిస్తే పట్టణాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు.భువనగిరి పట్టణంలోని 18వ వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని, త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిట్టల బాలారాజు కి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వమైన మద్దతు లభిస్తోందని, ప్రతి వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ పిట్టల సునీత అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కానుకూరి ప్రేమ్ కుమార్ మహేష్ ఎడమ పవన్ శివకుమార్ నాగరాజు శేఖర్ కుమార్ చింటూ కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక .



పినపాక, ఫిబ్రవరి 6,జన సముద్రం న్యూస్.

పినపాక మండల కేంద్రంలో సత్యమేవ జయతే పినపాక ప్రెస్ క్లబ్ (రిజిస్ట్రేషన్ నెం. 65/22) నూతన కమిటీని శుక్రవారం రాళ్లవాగు పెద్దమ్మ గుడి వద్ద ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 16 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటైంది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా కొంపెల్లి సంతోష్ గెలుపొందగా, ఉపాధ్యక్షులుగా గొడిశాల యోగి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గుడికందుల రాజశేఖర్, కోశాధికారిగా గాడుదుల దిలీప్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా నిట్ట వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు.

అలాగే గౌరవ సలహాదారుగా నిమ్మ లింగారెడ్డి, సాంస్కృతిక--క్రీడా విభాగం బాధ్యతలను బోడ లక్ష్మణరావు చేపట్టారు. సహాయ కార్యదర్శిగా రేసు కోటేశ్వరరావు, సలహాదారులుగా కొంపెల్లి మల్లేష్, నాగేష్ కొంపెల్లి నియమితులయ్యారు. సభ్యులుగా గుమాస్ వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీనివాసరావు, తోకల శంకర్, మహమ్మద్ రియాజ్, వీరముష్టి ఉదయ్ కుమార్, అందం యాకన్నలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా గౌరవ న్యాయ సలహాదారులు ప్రముఖ న్యాయవాది కర్నే రవి, సీనియర్ జర్నలిస్టులు బిల్లా నాగేంద్రబాబు, శ్రీరామ్ బృహస్పతి, కర్నే బాబు, సుధీర్ బాబు తదితరులు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ మాట్లాడుతూ పాత్రికేయుల హక్కులు, సమస్యల పరిష్కారానికి తమ ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. పినపాక మండలంలోని పాత్రికేయులందరికీ అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని గౌరవ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును కోరారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే, అధికారుల వరకు చేరవేసే బాధ్యతను సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు కృషి చేయాలి,,

●నూతన సర్పంచులను సన్మానించిన ప్రభుత్వ అధికారులు,,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 6:





భీమారం మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన 11 గ్రామపంచాయతీల సర్పంచులను భీమారం మండల ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రోజున ఘనంగా సన్మానించారు, నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ హాజరయ్యారు, భీమారం మండల ఎంపీడీవో మధుసూదన్ మాట్లాడుతూ నూతన సర్పంచులందరూ ప్రభుత్వం నిర్వహించిన శిక్షణ తరగతులకు హాజరై, తమ యొక్క విధులు బాధ్యతలను తెలుసుకున్నారని, గ్రామంలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే సమన్వయంతో సమస్యలను పరిష్కరించడానికి వీలవుతుందని అన్నారు, భీమారం మండల తహసిల్దార్ సదానందం మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ అభినందనలు తెలుపుతున్నట్టు, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలలో రెవెన్యూ శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్టు, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్టు గ్రామాల్లో సర్పంచులు ప్రజలను సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని అన్నారు, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్టు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలు వినియోగించుకునేలా కృషి చేయాలని అన్నారు, భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజల సంక్షేమానికి ఎప్పుడు ముందుంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల పంచాయత్ అధికారి సతీష్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ అంజమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రజిత, జైపూర్ వైద్యాధికారి ముస్తఫా, ఉపాధి హామీ ఎపిఓ జీనత్, ఎంపీడీవో కార్యాలయ సూపరిడెంట్ సంజీవ స్వామి, పంచాయతీరాజ్ ఏఈ. రాజ్ కుమార్, భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి, పోలంపల్లి సర్పంచ్ దర్శనాల ప్రమీల, నర్సింగాపూర్ సర్పంచ్ పెద్దల రూప, కాజిపల్లి సర్పంచ్ కొండ శ్యామల, దాంపూర్ సర్పంచ్ చేగొండ కుమార్, ధర్మారం సర్పంచ్ దాసరి మణిదీప్, బూరుగుపల్లి సర్పంచ్ మాడె మల్లేష్, మద్దికల్ సర్పంచ్ పోతం సమ్మన్న, ఆరెపల్లి సర్పంచ్ ఆకుదారి వీరయ్య, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ నోటిఫికేషన్ నా.?

- జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఈ చిన్నచూపు.?
- అర్హత ఉన్న అన్ని పత్రికలను వెంటనే ఎం--పానల్ చేయాలి
- నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డ్ ఇవ్వకుంటే ఉద్యమిస్తాం: టీజేఎస్ఎస్
- పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వటైజ్మెంట్లతో వందల్లో చిన్న పత్రికలు బాగుపడతాయి
- రిపోర్టర్ల పై సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కక్ష కట్టారా.?

రాష్ట్రంలో అర్హత ఉన్న పత్రికలను ఎం-ప్యానల్ చేయకుండానే అక్రిడేషన్‌కు అప్లై చేసుకోవాలని నోటిఫికేషన్ ఇవ్వడం అనేక అనుమానాలకు తావిస్తోంది.
ఇది కేవలం పరిపాలనా నిర్ణయమా.?
లేదా చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లను పక్కన పెట్టే కుట్రానా.? అనే ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయని జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.
ఎన్నికల ముందు మీడియా, ముఖ్యంగా చిన్న పత్రికలు, ఫీల్డ్ రిపోర్టర్లు కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లారు. టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అలాంటి జర్నలిస్టులే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనగదొక్కబడుతున్నారా.? అంటే కాంగ్రెస్ ప్రభుత్వం రిపోర్టర్లను పూర్తిగా పక్కన పెట్టేయడం జరుగుతుందన్నారు.

**ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ అంటే ఎవరికీ లాభం.?**

ఎం-ప్యానల్ అనేది కేవలం ఒక అధికారిక ప్రక్రియ కాదు. పత్రిక నిజమైనదా.? క్రమం తప్పకుండా ప్రచురణ జరుగుతుందా.?
ఫీల్డ్‌లో పని చేసే రిపోర్టర్లు ఉన్నారా.? ప్రజా సమస్యలపై కథనాలు వస్తున్నాయా.? ఈ విషయాలన్నిటిని డిపిఆర్వోలు ఐ అండ్ పి ఆర్ పర్యవేక్షించాలి. కానీ వాళ్ళ పర్యవేక్షణ ఎక్కడ.?
జిల్లా డిపిఆర్ఓ ల వద్ద జిల్లాలో పనిచేసే రిపోర్టర్ల సమాచారం ఉందా.? ఎం పానెల్ చేయకుండా అక్రిడేషన్ ఇస్తే పేపర్ మీద మాత్రమే ఉన్న పత్రికలు, అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసే బినామీ మీడియా సంస్థలకే దారితీయదా.?
దీని వల్ల నిజంగా రోడ్డెక్కి వార్తలు తెచ్చే గ్రౌండ్ రిపోర్టర్లు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయం సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు గుర్తించడం లేదు.

**చిన్న పత్రికలు అంటే సీఎం రేవంత్ రెడ్డికి గిట్టదా.?**

గత కెసిఆర్ ప్రభుత్వంలో చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు మీడియా ముఖంగా ప్రశ్నించారు. ప్రస్తుతం రేవంత్ సర్కార్ అధికారంలో ఉంది మరి చిన్న పత్రికలకు మీడియాకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిచిపోయారా.? పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వటైజ్మెంట్ ఖర్చులలో దాదాపు చిన్న పత్రికలు అన్ని బతికి బట్ట కడతాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎందుకు అర్థం చేసుకోవడం లేదు అధికారంలోనికి రావడానికి చిన్న పత్రికల సహాయం కావాలి వచ్చిన తర్వాత తొక్కి వేయాలి ఇదేనా.?
ఈ నిర్ణయంతో ఒక ప్రశ్న స్పష్టంగా వినిపిస్తోంది, "చిన్న పత్రికలు అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిట్టదు అని"
పెద్ద పత్రికలకు కోట్ల రూపాయల ప్రకటనలు,చిన్న పత్రికలకు మాత్రం ఎంపానెల్ లేదు. భరోసా లేదు. గుర్తింపు లేదు,ఇదేనా ప్రజా పాలన.?ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాకు ఇచ్చిన గౌరవం.?జర్నలిస్టులతోనే అధికారంలోకి వచ్చి,మీడియా స్వేచ్ఛ గురించి మాట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఈరోజు అదే మీడియాను నియంత్రించే ప్రయత్నం చేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నచ్చినవారికి అక్రిడేషన్,ప్రశ్నించేవారికి నిరాకరణ..జర్నలిస్టుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం కాదా.? మొదటగా అర్హత ఉన్న చిన్న పత్రికలకు ఏం ప్యానల్ చేయాలనిప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోకపోవడం బాధాకరంగా మారింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ముందుగా అర్హత ఉన్న పత్రికలను వెంటనే ఎం-ప్యానల్ చేయాలి. ఆ తర్వాతే అక్రిడేషన్ ప్రక్రియ చేపట్టాలి.చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లకు న్యాయం చేయాలి. లేకపోతే ఇది మీడియాపై దాడిగా, స్వేచ్ఛను హరించే చర్యగా చరిత్రలో మిగిలిపోతుందని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిజర్నలిస్టులను చిన్నచూపు చూడడం ద్వారా కాదువారికి గౌరవం ఇవ్వడం ద్వారా మాత్రమేప్రభుత్వం బలపడుతుందని టీజేఎస్ఎస్ సూచించింది.

# కన్నుల పండువగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- దవళగిరి క్షేత్రంలో వైభవంగా శ్రీ అలవేలు మంగ సమేత వేంకటేశ్వర కళ్యాణం
- భక్తిపారవశ్యంలో కేశంపేట!?శ్రీవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి
- కేశంపేట ఆలయ ఉత్సవాల్లో మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి.





కేశంపేట మండల కేంద్రంలోని పుణ్యక్షేత్రం శ్రీ దవళగిరి వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం భక్తి నినాదాలతో మారుమోగింది. శ్రీ అలవేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది.
ఈ వేడుకలో కేశంపేట మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు విశాల శ్రవణ్ రెడ్డి దంపతులకు స్వామి వారి ఆశీర్వచనాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఆ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు మండల ప్రజలందరిపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. గ్రామస్తులు, భక్తుల రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి....

## పరిగిలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి విస్తృత ప్రచారం



పరిగి మున్సిపాలిటీ పరిధిలో నీ 8వ వార్డులో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి అంగోత్ మహేందర్ బాబీ బాయి కి,10 వ వార్డు బండలింటి రామచంద్రయ్య కి,17 వ వార్డు అంతారం సురేఖ తరుపున ప్రచారంలో పాల్గొన్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు, బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి.కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఎర్రగడ్డ పల్లిలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం



పరిగి మండల పరిధిలోని ఎర్రగడ్డ పల్లి గ్రామంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ గౌస్ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఎర్రగడ్డ పల్లిలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ చేసిన అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## "కాంగ్రెస్ విజయంతోనే షాద్‌నగర్ ప్రగతి సాధ్యం" - 25వ వార్డులో విశాల శ్రవణ్ రెడ్డి ఎన్నికల హోరు!



కాంగ్రెస్ పార్టీకి వేసే ప్రతి ఓటు షాద్‌నగర్ అభివృద్ధికి పునాది. అని కేశంపేట మండలం మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 25వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పెంటయ్య గెలుపును కాంక్షిస్తూ ఆమె వార్డులో ముమ్మరంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని, పార్టీ ప్రకటించిన గ్యారంటీలను ప్రజలకు వివరించారు.వార్డులోని ప్రతి కాలనీలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమైన విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సామాన్య ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల నమ్మకమే తమ పార్టీ బలమని స్పష్టం చేశారు.గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన కాలనీ సమస్యలను గుర్తించామని, పెంటయ్యను గెలిపిస్తే దశలవారీగా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి పెంటయ్య అని, ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.అభివృద్ధికి హస్తం.. అండగా నిలుద్దాంమార్పు రావాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యం. షాద్‌నగర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు హస్తం గుర్తుకు ఓటు వేయండి. మీ సమస్యలను తీర్చే బాధ్యత మాది.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభ్యర్థి పెంటయ్యకు కాలనీ వాసులు ఘనస్వాగతం పలికి తమ మద్దతును ప్రకటించారు.

# అశ్వాపురం గ్రామపంచాయతీలో విద్యుత్ స్తంభాల కొరత...

కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, ఏఈ కి మెమోరాండం అందజేత...



**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ సరైన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామపంచాయతి సర్పంచ్, ఉపసర్పంచ్ శుక్రవారం అశ్వాపురం మండల విద్యుత్ శాఖ ఏఈ కి మెమోరాండం అందజేశారు.గ్రామపంచాయతీలలో కొత్తగా ఏర్పడిన కాలనీలు, వ్యవసాయ ప్రాంతాలు, నివాస ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు లేకపోవడం వల్ల కరెంటు సరఫరా సక్రమంగా లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వారు మెమోరాండంలో వివరించారు. ముఖ్యంగా వర్షాకాలం, ఎండాకాలంలో గాలులు వీచిన సమయంలో విద్యుత్ తీగలు తెగిపడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలుగా కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ లైన్లను సక్రమంగా విస్తరించాలని కోరారు. అశ్వాపురం గ్రామపంచాయతీల పరిధిలో సుమారు 50 విద్యుత్ స్తంభాలు అత్యవసరంగా అవసరమున్నాయని మెమోరాండంలో పేర్కొన్నారు.ప్రజల భద్రత, సౌకర్యాల దృష్ట్యా ప్రభుత్వం ఈ విద్యుత్ స్తంభాలను ఫ్రీగా గ్రామపంచాయతీకి మంజూరు చేయాలని సర్పంచ్ , ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ సెక్రటరీ కోరారు. ఈ సమస్యపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# అంగన్వాడీల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**చింతపల్లి ఫిబ్రవరి 6 జనసముద్రంన్యూస్**



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో అక్షరాభ్యాసం, పోషణ అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ప్రాధాన్యతను తెలియజేస్తూ, వాటి బలోపేతానికి గ్రామస్థులంతా సమిష్టిగా కృషి చేయాలని పోలేపల్లి రాంనగర్ సర్పంచ్ దొంతగోని యాదమ్మ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం, పోషణపై అవగాహన, అలాగే ౘామీజ× కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు సరైన పోషణ అవసరమని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సర్పంచ్ తెలిపారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు పోషణపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు అంగన్వాడీల పాత్ర కీలకమని కార్యక్రమంలో వివరించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతగోని యాదమ్మ, ఉపసర్పంచ్ పోలే రాజు,
సెక్రటరీ ప్రదీప్,సూపర్వైజర్ సుగుణ,
అంగన్వాడీ టీచర్లు శారద, పద్మ,
ఆయాలు పర్వతమ్మ, ఆశా విమల,
గ్రామ పెద్దలు దొంతగోని శేఖర్ గౌడ్,
తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా పదోన్నతి పొంది జిల్లా ఎస్పీ డా. శబరీష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన హెడ్ కానిస్టేబుళ్లు.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 6**
మహబూబాబాద్ జిల్లా లో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.
పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్స్ సీ.హెచ్ శ్రీనివాసరావు, పి. రాంబాబు, డీ. వెంకటేశ్వర్లు కు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేసి, పోలీసు శాఖలో బాధ్యతలు మరింత నిబద్ధతతో, ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ, సేవాభావం, ప్రజల పట్ల స్నేహపూర్వక దృక్పథం కలిగి విధులు నిర్వర్తించాలని దిశానిర్దేశం చేశారు.



# ప్రతినాయిక ఛాయలున్న పాత్రలో?

అల్లు అర్జున్ – రష్మికలది వెండితెరపై హిట్ జోడీ. ఈ ఇద్దరూ విజయవంతమైన 'పుష్ప' సిరీస్ సినిమాలతో అందర్నీ మెప్పించారు. వీళ్లిద్దరూ ఇప్పుడు మరోసారి కలిసి తెర పంచుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ బహుభాషా చిత్రం సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాలో రష్మిక ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు కొన్నాళ్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడా పాత్ర చిత్రీకరణ కోసం ఆమె సెట్స్‌లోకి అడుగు పెట్టిందని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఇందులో రష్మికది ప్రతినాయిక ఛాయలున్న పాత్రగా ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతం ముంబయిలో జరుగుతున్న కొత్త షెడ్యూల్‌లో ఆమెతో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇది సైన్స్ ఫిక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథతో రూపొందుతున్న సినిమా. అల్లు అర్జున్ ఇందులో రెండు భిన్నమైన పాత్రల్లో కనువిందు చేయనున్నట్లు తెలిసింది. దీపికా పదుకొణె కథానాయిక. మృణాల్ ఠాకూర్, జాన్వీకపూర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్లు ప్రచారం వినిపిస్తున్నా.. ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

# జపాన్ మ్యాగజైన్‌పై ప్రభాస్




ప్రఖ్యాత జపాన్ మ్యాగజైన్ అనన్ బ్యాక్ కవర్‌పై కనిపించనున్న తొలి భారతీయ సోలో కథానాయకుడిగా ప్రభాస్ చరిత్ర సృష్టించనున్నారు. ఈ నెల 10న విడుదల కానున్న ఆ మ్యాగజైన్‌పై ప్రభాస్‌కి ప్రేక్షకుల్లో ఉన్న ఆకర్షణని కీర్తిస్తూ ఆయన చిత్రాన్ని ప్రచురించనుంది. 'ఆర్.ఆర్.ఆర్' విడుదల తర్వాత రామ్‌చరణ్, ఎన్టీఆర్ కలిసి ఆ మ్యాగజైన్‌పై కనిపించారు. ఆ తర్వాత ప్రభాస్‌కి ఆ గౌరవం దక్కనుంది. అందుకు సంబంధించిన కవర్‌పేజీ ఇప్పటికే సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. 'బాహుబలి' సినిమాలతో ప్రభాస్‌కి జపాన్‌లో విశేషమైన అభిమాన గణం ఏర్పడింది. అప్పట్నుంచి ఆయన సినిమాలు జపాన్‌లోనూ విడుదలవుతున్నాయి. 'కల్కి 2898 ఎ.డి' చిత్రం కూడా అక్కడ విడుదలై విజయవంతంగా ప్రదర్శితమైంది. అప్పుడే ప్రభాస్ త్వరలోనే జపాన్ వస్తానని అభిమానులకు చెప్పారు. ఆ మాట మేరకే గత డిసెంబరులో ప్రభాస్ టోక్యో వెళ్లారు. ఆ సందర్భంగానే కవర్‌ఫొటో షూట్ జరిగింది. ప్రభాస్ ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాలతో బిజీగా ఉన్నారు. త్వరలోనే 'కల్కి 2' కూడా పట్టాలెక్కనుంది.



## బెజ్ కలర్ చీరలో దేవకన్యలా రిద్ది కుమార్.. చూపుతిప్పుకోనివ్వని ఈ బ్యూటీ అసలు కథ ఇదే!

చీరకట్టులో మెరిసిపోయే సౌందర్యం, చూపుతిప్పుకోనివ్వని హుందాతనంతో ఆకట్టుకుంటోంది నటి రిద్ది కుమార్. సంప్రదాయ వేషధారణకు ఆధునిక హంగులు అద్దడంలో ఈ ముద్దుగుమ్మ శైలే వేరు. లేటెస్ట్ గా ఈ బ్యూటీ తన ఫోటో షూట్ పిక్స్ ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. రిద్ది అందాలకు నెటిజన్లు ఫిదా అవుతూ లైకుల వర్షం కురిపిస్తున్నారు.

రిద్ది కుమార్ తాజాగా పోస్ట్ చేసిన ఫోటోల్లో బెజ్ కలర్ చీర, మెరిసిపోయే సిక్విన్ బ్లౌజ్‌లో దేవకన్యలా కనిపిస్తోంది. సున్నితమైన ఆభరణాలు, ఆకర్షణీయమైన హావభావాలతో ఆమె "ఓల్డ్ స్కూల్ చార్మ్"ను గుర్తుకు తెస్తోంది. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా, తన డ్రెస్సింగ్ స్టైల్‌లో ఒక రకమైన హుందాతనాన్ని ప్రదర్శిస్తూ ఈ బ్యూటీ నెటిజన్లను ఫిదా చేస్తోంది.

**– ఆర్మీ బ్యాక్ గ్రౌండ్ నుంచి వెండితెర వరకు..**

రిద్ది కుమార్ కేవలం అందగత్తె మాత్రమే కాదు, మంచి విద్యావంతురాలు కూడా. మహారాష్ట్రలోని షిర్డీ సమీపంలో, ఒక ఆర్మీ కుటుంబంలో జన్మించిన ఆమె, క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో పెరిగారు. పుణెలోని ప్రఖ్యాత ఫెర్గూసన్ కాలేజీలో ఫిలాసఫీ లో పట్టభద్రురాలైన రిద్ది, సినీ రంగ ప్రవేశానికి ముందే మోడలింగ్‌లో తన సత్తా చాటారు. ప్రతిష్ఠాత్మకమైన 'ఫేస్ ఆఫ్ ఇండియా' టైటిల్ గెలవడం ఆమె కెరీర్‌కు మలుపు తిప్పింది. నటన కంటే ముందు ఆమె డ్యాన్స్ టీచర్‌గా, యాంకర్‌గా కూడా పనిచేసింది.


**– బహుభాషా నటిగా..**

2018లో రాజ్‌తరుణ్ సరసన 'లవర్' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రిద్ది, అతి తక్కువ కాలంలోనే తెలుగు, హిందీ, మరాఠీ, మలయాళ భాషల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'అనగనగా ఓ ప్రేమకథ', 'రాధే శ్యామ్', 'సలాం వెంకీ'లో నటించి మెప్పించింది. 'క్యాండీ', 'హ్యూమన్' వంటి వెబ్ సిరీస్‌ల ద్వారా విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. 2025లో వచ్చిన 'సూపర్ బాయ్స్ ఆఫ్ మలేగావ్'లో మల్లిక పాత్రలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి.

రిద్ది కుమార్ కెరీర్‌లో అత్యంత కీలకమైన చిత్రం 'ది రాజా సాబ్'. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన 'అనిత' అనే కీలక పాత్రలో అలరించింది. నిరంతరం తన లుక్స్‌తో, నటనతో ప్రయోగాలు చేస్తున్న రిద్ది కుమార్, గ్లామర్‌కు కొత్త నిర్వచనం చెబుతోంది. తాజాగా వైరల్ అవుతున్న ఈ ఫోటోలు ఆమె క్రేజ్‌ను మరింత రెట్టింపు చేశాయి.



# ఈ నెలలోనే 'మృత్యుంజయ్'



శ్రీవిష్ణు కథానాయకుడిగా నటించిన 'మృత్యుంజయ్' ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. శ్రీ హుసేన్ షా కిరణ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. లైట్‌బాక్స్ మీడియా, పిక్చర్ పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలపై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి సంయుక్తంగా నిర్మించారు. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ కథతో రూపొందిన ఈ చిత్రం విడుదల తేదీని ప్రకటిస్తూ గురువారం చిత్రబృందం ప్రత్యేకమైన పోస్టర్‌ని విడుదల చేసింది. విజయవంతమైన 'సింగిల్' తర్వాత శ్రీవిష్ణు కథానాయకుడిగా ప్రేక్షకుల ముందుకొస్తున్న చిత్రమిదే. ఆయన సరసన రెబా మోనికా జాన్ కథానాయికగా నటించారు. 'సామజవరగమన' తర్వాత ఆ ఇద్దరూ కలిసి నటించిన చిత్రమిది. ఉత్కంఠ రేకెత్తించే కథ, కథనాలతో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్‌ని పంచుతుందని సినీ వర్గాలు చెప్పాయి. ఈ చిత్రానికి కూర్పు: శ్రీకర్‌ప్రసాద్, ఛాయాగ్రహణం: విద్యాసాగర్, సంగీతం: కాలభైరవ, ప్రొడక్షన్ డిజైన్: మనీషా ఎ.దత్.


# 'ధురంధర్ 2'లో యామి?

ఈ మధ్య కాలంలో అదిరిపోయే యాక్షన్ కథలు, శక్తిమంతమైన పాత్రలతో అలరించే ప్రయత్నం చేస్తోంది బాలీవుడ్ కథానాయిక యామీ గౌతమ్. ఇందులో భాగంగానే ఇప్పుడామె మరో యాక్షన్ ప్యాక్డ్ పాత్రకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే విడుదలై కాసుల వర్షం కురిపించిన 'ధురంధర్'కు సీక్వెల్‌గా 'ధురంధర్: ది రివెంజ్' రూపొందుతున్న సంగతి తెలిసిందే. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా ఆదిత్య ధర్ తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలో యామి అతిథి పాత్రలో మెరవనున్నట్లు సమాచారం. ఇప్పటికే తన పాత్ర కోసం దాదాపు 5రోజులు షూటింగ్‌లో పాల్గొందని, ఆమె సినిమాలో కనిపించేది కొన్ని నిమిషాలే అయినా.. ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరిచేలా యామి గెటప్ ఉంటుందని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జియో స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ చిత్రం మార్చి 19న థియేటర్లలోకి రానుంది.



# ది బ్లాక్ గోల్డ్ లో డూప్ లేకుండా యాక్షన్ సీక్వెన్సులు

హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తూనే, లీడ్ రోల్‌లో సంయుక్త నటిస్తున్న చిత్రం 'ది బ్లాక్ గోల్డ్'. ఈ యాక్షన్ డ్రామాకు 'చింతకాయల రవి' ఫేమ్ యోగేష్ కేఎంసీ దర్శకుడు. రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఇందులో సంయుక్త పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తోంది. దీనికోసం ఆమె డూప్ లేకుండా భారీ యాక్షన్ సీక్వెన్సులు చేస్తోందని టీమ్ తెలియజేసింది. ఈ స్టంట్స్‌లో అవుతున్న గాయాలను కూడా పట్టించుకోకుండా సంయుక్త షూటింగ్ చేస్తున్నట్టు చెబుతూ.. తనకు గాయాలైన ఫొటోను టీమ్ పోస్ట్ చేసింది. ఈ యాక్షన్ సీక్వెన్సులు సినిమాకు హైలైట్‌గా నిలవనున్నాయని, సంయుక్త కెరీర్‌లో ఇది స్పెషల్ మూవీగా నిలవనుందని అన్నారు. మురళీ శర్మ, రావు రమేష్, నాజర్, రవీంద్ర విజయ్, ఆడుకలం నరేన్, బీవీఎస్ రవి ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నాడు. తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లోనూ సమ్మర్‌లో సినిమా రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు.






## ఎర్రచందనం ముద్దాయిలు ఇద్దరిపై పీడీ యాక్ట్..!!

### ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న టాస్క్ ఫోర్స్..!!

**తిరుపతి జిల్లా ఇంచార్జ్ న్యూస్ ఫిబ్రవరి 6 జనసముద్రం న్యూస్**


నారాయణస్వామి
అబ్దుల్ లతీఫ్,@ సేటు @ సేటుబాయి

తిరుపతి జిల్లాఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న కర్నాటక కు చెందిన నారాయణ స్వామి (48) తమిళనాడుకు చెందిన సయ్యద్ అబ్దుల్ లతీఫ్, ఎలియాస్ సేటు ఎలియాస్ సేటు బాయ్ (49)లపై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అములులో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో ఏఎస్పీ జె. కులశేఖర్ మార్గ నిర్దేశకత్వంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ లు అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇద్దరు ముద్దాయిలు నారాయణ స్వామి, సయ్యద్ అబ్దుల్ లతీఫ్ ఎలియాస్ సేటు ఎలియాస్ సేటు బాయ్ లపై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ , వీరిపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. వీరిద్దరూ ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితులను కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే అనేక మందికి శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాకు ప్రయత్నించి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. స్మగ్లర్లకు శిక్ష పడటంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేసుకో పడతాయని తెలియజేసారు.

## ఇది మంచి ప్రభుత్వం - అభివృద్ధే లక్ష్యం - ప్రజలే ప్రాధాన్యం

- మాచర్ల అభివృద్ధి బాటలో మరో కీలక అడుగు
- 10 వార్డు, వినాయకుని గుట్ట లో నూతన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 6 ;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషితో.. 10వ వార్డు మరియు వినాయకుని గుట్ట లోని వార్డుల్లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ ఛైర్మన్ మదర్ సాహెబ్, మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, కజ్జం సైదయ్య, ఉప్పుతోళ్ళ చెన్నకేశవులు, బత్తుల అనిల్, కంభంపాటి దానం బాబు, ఉషా కిరణ్ కుమార్ పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విజయవాడ మంగళగిరి టిడిపి ఆఫీస్ నందు..

### "వర్క్ షాప్ కు".. హాజరైన పార్టీ టిడిపి నాయకులు...!!

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 6 జనసముద్రం న్యూస్**



తిరుపతి జిల్లా కోడూరు నియోజకవర్గాలలో బూతు స్థాయిలో పార్టీని పటిష్ట చేయు కేఎస్ఎస్ లు బూత్ కన్వీనర్లు కోకన్యలు క్లస్టర్లు ఇన్చార్జిలు ఎమ్మెల్యేలు వారి వారి పరిధిలో బూతు స్థాయి నుంచి నియోజకవర్గస్థాయిలో ప్రతి గ్రామంలోనూ ప్రతి కులము వారు తను కలిసి మమేకమై పార్టీ ఇది విధానాలు పార్టీ చేస్తున్నటువంటి కార్యక్రమాలు లోపాలు ప్రజలకు తెలియజేయడం.. వారు ఏ విషయాలలో నిరుత్సాహంగా ఉన్నారో తెలుసుకుని వారికి న్యాయబద్ధంగా రావలసిన ప్రతి పథకాన్ని అందజేయడం.. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన వి, చేపట్టబోయేవి వారికి తెలియజేయడం వారిని కలుపుకుని ఇప్పుడు భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేయడం కొరకు ఈ వర్క్ షాప్ జరిగినది..
ఈ కార్యక్రమంలా రాష్ట్ర ఖాది చిన్న పరిశ్రమల చైర్మన్.. "కేకే చౌదరి".. స్టేట్ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు.. "పంతగాని నరసింహ ప్రసాద్".. జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మ శివ, ఓబులవారిపల్లె మాజీ.. "ఎంపీపీ వెంకటేశ్వర రాజు,,.. కోఆర్డినేటర్ విజయ్ భాస్కర్ రాజు, ఓబులవారిపల్లి క్లస్టర్ రెడ్డయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారని రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ ఆపరేషన్ స్టేట్ డైరెక్టర్.. "పులెల రమేష్ బాబు" తెలిపారు

## ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న... "కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి వైఎస్ షర్మిల రెడ్డి"..!!

### స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వల్లి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో..!



**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 6 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం కలికిరి పట్టణ సర్కిల్ నందు ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వల్లి , అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి యాత్రకు రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గోసాల దేవి, కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగల శాంతయ్య , పుల్లంపేట మండల అధ్యక్షులు సిగమాల రమేష్, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు మోడపోతుల నరసింహులు ,నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసల బాలమురళీకృష్ణ, పెనగలూరు మండల అధ్యక్షులు కొత్తూరు అనిల్ కుమార్, చిట్వేల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంచలయ్య (చిన్న), యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


## జూద స్థావరంపై పోలీసులు దాడి ముగ్గురు అరెస్ట్

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 06,**



ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, ఎర్రంపేట గ్రామంలో జూదం ఆడుతున్నారనే పక్కా సమాచారంతో శుక్రవారం ఉదయం కొయ్యలగూడెం సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జూద స్థావరంపై దాడి చేయడం జరిగింది.. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 19 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు.. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## బి సి చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా చిటికిన రమేష్ నియామకం



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 06,**

బి సి చైతన్య సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఏలూరు జిల్లా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన బి సి గౌడ కులానికి చెందిన చిటికిన రమేష్ నియమితులు అయినట్లు రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు గురువారం ఏలూరు లోని సంఘ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు తనకు నియామక పత్రాన్ని అందజేశారు అని రమేష్ తెలిపారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నూట ముప్పై కులాలు కు పైబడి వున్న బి సి మరియు బి సి ఉపకులాల అభివృద్ధికి తాను కృషిచేస్తాను అని తెలిపారు తనపై ఎంతో నమ్మకంతో తనకు పదవి అందించిన రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు మరియు రాష్ట్ర కమిటీకి తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో బి సి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 12వ తెది న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

### ఏపీఎండీసీ సంస్థ లో దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి... సీఐటీయూ రాష్ట్ర నాయకులు కందారపు మురళి మరియు ఓబులు పిలుపు

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్
ఫిబ్రవరి 6 జనసముద్రం న్యూస్**



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామ పరిధిలో నీ ఏపీఎండీసీ సంస్థ మంగంపేట బ్రాంచ్ నందు సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాలు సమావేశమై ఫిబ్రవరి 12 వ తేదిన జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, అలాగే ఏపీఎండీసీ సంస్థలోపనిచేస్తున్నకార్మికసమస్యలనుపరిష్కరించాలని,ఏపీఎండీసీసంస్థ ను కాపాడుకోవాలని ఏపీఎండీసీ సంస్థ మంగంపేట లో కార్మికులనుద్దేశించి
మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమం లో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కందారపు మురళి, ఓబులు గారు మాట్లాడుతూ లేబర్ కోడ్లు రద్దు కై ఫిబ్రవరి 12 దేశ వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏపీఎండీసీ కార్మికులకు పిలుపునిచ్చారు!!
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు, ఉద్యోగుల హక్కులను హరించే విధంగా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో సాధించుకున్న కార్మిక చట్టాలన్నింటిని రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టి, కార్మికుల హక్కులు హరిస్తున్నదని అన్నారు,ఈ లేబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మిక వర్గంతీవ్రంగా నష్టపోతుందని అన్నారు, కనీసం కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు,కనీస వేతనం, ఉద్యోగ భద్రత,కార్మిక హక్కులు అడిగే స్వేచ్ఛ మొదలైనవి కోల్పోతారని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.
కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయి,
ఈ విధానాలవలన కార్మిక వర్గం, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కార్మిక చట్టాలను రద్దుచేస్తే కార్మిక సంక్షేమం, భద్రత అందని ద్రాక్షగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు,
ఈ లేబర్ కోడ్ల వలన కనీస వేతనాలు చట్టం, పీఎఫ్,ఈఎస్ఐ, గ్రాడ్యుటి, లాంటి హక్కులు హరించబడతాయి అన్నారు.సిపిఎం వామపక్ష ప్రభుత్వాలు, ఉన్న కేరళలో, లేబర్ కోడ్లు అమలు చేయమని, అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి హెచ్చరిక పంపాయని. ఇది ఉద్యోగులు కార్మికులు, కర్షకుల ప్రభుత్వం అన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా లేబర్ కోడ్లను అమలుచేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు,అలా చేసే ధైర్యం ఉందా అని అన్నారు.. ఈ లేబర్ కోడ్లు అమలు జరిగితే కార్మిక హక్కులు పూర్తిగా కోల్పోతారని, కార్మికుల మనుగడ ఉండదని దేశంలో ఉన్న జాతీయ కార్మిక సంఘాలు అన్ని ఒక్కతాటిమీదికి వచ్చి ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తంగా కేంద్రానికి కనువిప్పు కలిగేవిధంగా ఒక్క రోజు సమ్మె చేయాలని జాతీయ కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చిందని, దీనిలో భాగంగా ఏపీఎండీసీ సంస్థలో ఉన్న కార్మికులు అందరూ ఒక్క రోజు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు.
అలాగే ఏపీఎండీసీ సంస్థ లో అనేక సంవత్సరాల నుండి పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకుండా వెట్టి చాకిరీ చేపించడం చాలా దారుణం అన్నారు,గతంలో ఇచ్చిన గిఫ్ట్ అమౌంట్ ఆపడం దేనికి సంకేతం అని అన్నారు, యాజమాన్యం వెంటనే గిఫ్ట్ అమౌంట్ ఇవ్వాలని అన్నారు,అలాగే ఉద్యోగం చేస్తూ.. చనిపోయిన కార్మికులకు డెత్ ఇన్సూరెన్స్ 10 లక్షల రూ,, ఇవ్వకుండా,గ్రాట్యూటీ అమౌంట్ చెల్లించకుండా, చనిపోయిన వారి కుటుంబంలో ఉద్యోగం ఇవ్వకుండా, పెండింగ్ మెడికల్ బిల్స్ చెల్లించకుండా కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారు మండి పడ్డారు, ఈ అంశాలపైన ఏపీఎండీసీ కార్మికులు చేసే పోరాటంలో సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం ప్రత్యక్షంగా పాల్గొని వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తామని ఏపీఎండీసీ యాజమాన్యం ను హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో,సీఐటీయూ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ , పోరాట యూనియన్ నాయకులు,, వర్కర్స్ యూనియన్ నాయకులు, ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ నాయకులు మరియు పెద్ద సఖ్యలో కార్మికులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, ఫిబ్రవరి 06,**

ఏలూరు జిల్లా, టి.నర్సాపురం మండలం, తెడ్లం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మీ భూమి మీ హక్కు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి. బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై, ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను అర్హులైన రైతులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు మాట్లాడుతూ, రైతుల భూమి హక్కులను చట్టబద్ధంగా పరిరక్షించడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని తెలిపారు. గతంలో భూ రికార్డుల్లో ఉన్న లోపాలు, అస్పష్టతల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వాటికి శాశ్వత పరిష్కారంగా "మీ భూమి మీ హక్కు" కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు,
ఈ కార్యక్రమం ద్వారా భూముల కొలతలు, సరిహద్దులు, యాజమాన్య హక్కులు పూర్తిగా పరిశీలించి, పారదర్శకంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని చెప్పారు. దీని వల్ల రైతులకు బ్యాంకు రుణాలు పొందడం సులభమవుతుందని, అలాగే ప్రభుత్వ వ్యవసాయ పథకాల లబ్ధి నేరుగా అందుతుందని స్పష్టం చేశారు, రైతులు తమ భూముల విషయంలో ఎలాంటి అనుమానాలు లేకుండా ధైర్యంగా వ్యవసాయం చేసుకునే పరిస్థితి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు, పోలవరం నియోజకవర్గంలో రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, భవిష్యత్తులో కూడా రెవెన్యూ శాఖ ద్వారా మరిన్ని సంస్కరణలు అమలు చేయనున్నట్లు తెలిపారు, అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అర్హుడైన రైతుకూ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమం లో రెవెన్యూ శాఖ అధికారులు, జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు, టీడీపీ మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్, కూటమి నాయకులు శీలం వెంకటేశ్వరరావు, పిన్నమనేని మధు, జయవరపు శ్రీరామ్ మూర్తి, వీర రెడ్డి, బండి శ్రీను, దించినాలా బ్రహ్మం,ఎమ్.ఆర్.డిప్రసాద్,బొంతు సత్యనారాయణ, కొండపల్లి రవి, రాచప్రోలు నవీన్ పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద...

### ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే జేబిఆర్

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 6;**

మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే, ఆరాధ్య దైవం, ప్రజానాయకుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన దళితులకు నాడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు.. వైసీపి పార్టీ దాడుల్లో ఆర్థికంగా నష్టపోయిన115 మంది దళితులను ఆదుకునేందుకు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఒక్కొక్క కుటుంబానికి రూ. లక్ష చొప్పున మొత్తం రూ. కోటి,15 లక్షల రూ.ల నగదు చెక్కులను మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఆ దళిత కుటుంబాల వారు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రాజబోయిన మధుసూదన్ యాదవ్, ఎస్సీ కమిషన్ అధ్యక్షులు మేకల దాసు, దుర్గి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ లింగా బ్రహ్మయ్య, కళ్ళం రామాంజిరెడ్డి, పట్లవీడు టిడిపి సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు, బత్తుల ముక్కంటి, వెల్దుర్తి మండలం క్లస్టర్ ఇంఛార్జ్ రొండి ఆంజినేయులు,
గీదా వెంకటరెడ్డి, తాటికొండ అంజిరెడ్డి, మక్కెన చలమయ్య, గుర్రపుసాల బద్రి పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసిన యాగంటి మల్లిఖార్జునరావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 6;**



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 28వ వార్డు, వినాయకుడి గుట్ట ప్రాంతాల్లో 21 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్లకు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువతకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, సాగునీరు, రహదారులు, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అదే విధంగా మాచర్ల నియోజకవర్గంలో కూడా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిరెడ్డి అభివృద్ధికి మారుపేరని తెలిపారు. ఇప్పటికే పట్టణం లో రహదారుల విస్తరణ, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయాల మెరుగుదలతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అని వెల్లడించారు. 1994వ సంవత్సరం నుంచి కూడా మాచర్ల పట్టణంలో సిసి రోడ్లకి శ్రీకారం చుట్టిందే తెలుగుదేశం పార్టీ అని, పట్టణ ప్రజల నీటి వసతి కోసం మున్సిపాలిటీ నీటి ట్యాంకులు, సెంట్రల్ లైట్ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, బిజెపి నాయకులు ఓర్సు క్రాంతి కుమార్, బూత్ ఇంచార్జి కంభంపాటి దానంబాబు, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, బాదం భాయ్, దేగల యాకోబు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.


# ఒంటిమిట్టలో పురావస్తు శాఖ కార్యాలయం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 6:**



రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయ సమీపంలో తన కార్యాలయాన్ని పురావస్తు శాఖ శుక్రవారం ప్రారంభించారు. రామాలయ సమీపంలో పార్కు వద్ద జెసిబి సహాయంతో ప్రత్యేక కంటైనర్ ను ఏర్పాటు చేశారు. టిటిడి పురావస్తు శాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో రామాలయ అభివృద్ధి రక్షణ చర్యల పర్యవేక్షణ కోసమే ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## విద్యాంజలి 2.0 లో ఒంటిమిట్ట మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలి -ఎంఈఓ డాక్టర్ బ్రహ్మయ్య



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 6:**

ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యాంజలి 2.0 కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలని ఒంటిమిట్ట మండల ఎంఈఓ డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య ఉపాధ్యాయులను కోరారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒంటిమిట్ట నందు మండల స్థాయిలో ఉపాధ్యాయులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు సక్రమంగా వినియోగించి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఆర్పీలుగా జమాల్ రెడ్డి ఎంఎల్ వెంకటసుబ్బయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగన్ రాక కారణంగా ఆర్టీసీ బస్సులో అప్పిడి, పాలంకి. ప్రయాణం.

**మైలవరం ఫిబ్రవరి 6: జనసముద్ర న్యూస్ ప్రతినిధి:**
**ఎన్టీఆర్ జిల్లా ( మైలవరం)**



వైయస్ఆర్సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి జోగి రమేష్ ను పరామర్శించేందుకు తాడేపల్లి నుంచి ఇబ్రహీంపట్నం వస్తున్నారు.

ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రెడ్డిగూడెం మండల జడ్పిటిసి పాలంకి విజయభాస్కర్ రెడ్డిలు జగన్మోహన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొనేందుకుకారులో వెళుతుండగాపోలీసులు అడుగడుగునాఅడ్డంకులు సృష్టిస్తూఅడ్డుకున్నారు. దీంతో అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, పాలంకి విజయభాస్కర్ రెడ్డిలు ఆర్టీసీ బస్సులో ప్రయాణికుల ల ప్రయాణం చేస్తూవైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలసి ఇబ్రహీంపట్నం చేరుకున్నారు.

## నారాయణస్కూల్ లో ఉత్సాహంగా డెలిబ్రేషన్ పోటీలు



**జనసముద్రంన్యూస్:అనపర్తి, ఫిబ్రవరి:06**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తినియోజకవర్గం అనపర్తిలో విద్యార్థుల్లో మాట్లాడే సామర్థ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించాలనే ఉద్దేశంతో నారాయణ విద్యాసంస్థలో డెలిబరేషన్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏజీఎం షేక్ అలీషా ఆధ్వర్యంలో నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ అంశాలపై చక్కటి భావవ్యక్తీకరణతో ప్రసంగించారు.

విద్యార్థుల ప్రతిభను చూసిన ప్రిన్సిపాల్ నందకుమార్ ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి పోటీలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.

అనంతరం ఆర్ఎస్‌టి రాధాకృష్ణ, కోఆర్డినేటర్ గోపినాయుడు, ఏడి హరీష్, సాఫ్ట్ స్కిల్ మెంటార్స్ కిషోర్, దివ్యశ్రీ విజేతలకు మరియు పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, ప్రథమ, ద్వితీయ, తృతీయ మెడల్స్ అందజేసి అభినందించారు.

ఈ డెలిబ్రేషన్ పోటీలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, వేదికపై మాట్లాడే ధైర్యాన్ని మరింత పెంచాయని నిర్వాహకులు తెలిపారు.

## జగన్ రాకతో యువతలో ఉత్సాహం.





**మైలవరం ఫిబ్రవరి 6: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్జిల్లామైలవరంనియోజకవర్గంఇబ్రహీంపట్నంలో ఈరోజు మైలవరం ముద్దుబిడ్డ జోగి రమేష్ ఇంటిపై టిడిపి గుండాలు చేసిన అరాచకాన్ని నిలదీస్తూ ఈరోజు మన మాజీ ముఖ్యమంత్రివర్యులు వైస్ జగన్మోహన్ రెడ్డి సంగిభావం, పరమర్శించినారు. ఈ కార్యక్రమం ను విజయవంతం చేసిన జి. కొండూరు మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముఖ్యంగా మైలవరం , జి కొండూరు మండలం లో గ్రామపార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మరియు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు , ఎస్. తిరుపతిరావు , అందరికి ధన్యవాదములు.

## చింతలపూడి కాలవ గట్టుమట్టి అక్రమ రవాణా



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 06,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం మీదుగా ట్రాక్టర్ ట్రక్కులలో రవాణా అవుతున్న మట్టి చింతలపూడి ఎత్తిపోతల కాలువ గట్టునుండి అక్రమార్కులు మట్టిని యదేచ్ఛగా రవాణా చేస్తున్నారు. వారం రోజులుగా కన్నాపురం పులిరామన్నగూడెం గ్రామాల మధ్య ఉన్న ఎత్తిపోతల కాలవ గట్టు నుండి మట్టి రవాణా చేస్తున్నప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు అని రైతులు ఆరోపిస్తున్నారు, రేయింబవళ్లు మట్టి తోలకాలు సాగుతున్న చర్యలు తీసుకోకపోవడంతో భవిష్యత్తులో కాలువకు గండ్లు పడే ప్రమాదం ఉందని రైతులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం మండలాల లోని పరిసర గ్రామాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం నిబంధనలకు విరుద్ధంగా కాలవ గట్టు ఎత్తిపోతల మట్టిని వినియోగిస్తున్నట్లు తెలిసింది. అభివృద్ధి పనులు వినియోగించాల్సిన గ్రావెల్ మట్టికి బదులు నాణ్యతలేని మట్టిని వినియోగించడం వలన భవిష్యత్తులో నిర్మాణాలు సుదీర్ఘ కాలం ఉండవని ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులు వెళుతున్న సమయంలో రైతులకు చెందిన జీరాయితీ భూములను పేర్కొంటూ తీరా వాళ్లు వెళ్లిపోయాక మళ్ళీ కాలువ గట్టు తవ్వకాలు చేస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించడంలో మంత్రి లోకేష్ ముందుంటారు

## శాప్ చైర్మన్ రవి నాయుడు, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 06,**



ప్రముఖ అంతర్జాతీయ అథ్లెట్ జ్యోతి ఎర్రజికి గ్రూప్ -I మరియు ఇంటి స్థలం - నేడు రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదించడం జరిగిందని శాప్ చైర్మన్ రవి నాయుడు అన్నారు. ఎర్రజి జ్యోతి కి పెద్ద అన్నయ్యలా అండగా నిలిచిన మంత్రి నారా. లోకేష్ క్రీడల పట్ల అంకితభావం చూపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడాకారులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది అని మరొకసారి రుజువు అయింది ఆయన అన్నారు. అలాగే క్రీడాకారును ప్రోత్సహించడంలో లోకేష్ ముందుంటారు. ఎర్రాజి జ్యోతి కి అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కి, ఐటీ మరియు హెచ్ఆర్డి మంత్రి నారా. లోకేష్ కి మరియు క్యాబినెట్ సభ్యులకు శాప్ చైర్మన్ రవి నాయుడు ఏపీ స్పోర్ట్స్ ఆథారిటి డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంచి ప్రభుత్వానికి సహకరించండి: ఎమ్మెల్యే బొలిశెట్టి“

**తాడేపల్లిగూడెం( జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**



నిరంతరం ప్రజల క్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.

ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి వివిధ సమస్యలను పరిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలోనిరంతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తామని అన్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొనే వివిధ సమస్యల పరిష్కారం కోసం అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని అన్నారు. తాగునీరు,విద్యుత్తు, రోడ్లు, డ్రైన్లు తదితర మౌలికసదుపాయాలనుపూర్తిస్థాయిలో కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంలో ఇల్లు లేని వారందరికీ ఇల్లు కట్టించి చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రజలకు సకాలంలో వైద్య సహాయం అందించటానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున నిధులు కేటాయించి బాధితులకు సహకరిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు వర్తనపల్లి కాశి, పుల్ల బాబి,అడపా ప్రసాద్, చాపల రమేష్, పాలూరి వెంకటేశ్వరరావు, నల్లగంచి రాంబాబు, మద్దాల మణికుమార్, అడ్డగర్ల సురేష్, గట్టెం నాని, నీలపాల దినేష్ యాదవ్, బైన పాలకు ముఖేష్, వాడపల్లి సుబ్బరాజు, పేతిన గిరిధర్, ఉడతా బాలాజీ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కోడూరులో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్.

**మైలవరం ఫిబ్రవరి 6: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**





జి.కొండూరు మండలంలోని కోడూరు గ్రామంలో రూ.36 లక్షల 15 ఆర్థిక సంఘం నిధులతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి మైలవరం ఎమ్మెల్యే వసంతవెంకట కృష్ణప్రసాద్. శుక్రవారం శంకుస్థాపన చేశారు. గోకులం షెడ్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్. మాట్లాడుతూ పల్లెల్లో వైద్య ఆరోగ్య సేవలను గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా విస్తృతంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంలో పశువుల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరగా, దీనికి తగు కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నట్లుగా పేర్కొన్నారు.

కోడూరు గ్రామంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారికి ఘనస్వాగతం లభించింది. మామిడితోటల్లో కాయలను కోసేందుకు ట్రాక్టరుకు లిఫ్టును అమర్చిన గెరా విజయకుమార్ ను అభినందించారు.

ముక్కామల తరుణిప్రియ పుష్పాలంకరణ వేడుకలకు హాజరైచిన్నారినిఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా గురుకుల పాఠశాలలో ఐదో తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రవేశాలకు నోటిఫికేషన్



**జనసముద్రంన్యూస్:కరేంపుడి, ఫిబ్రవరి:06**

దరఖాస్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2026- 27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం )ల రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుండి, సెక్రెటరీ గారి ఆదేశానుసారం రాష్ట్రంలో ఉన్నటువంటి,బాలుల& బాలికలకు ఐదవ తరగతి నుండి ఇంటర్ ప్రథమ సంవత్సత్సరము నోటిఫికేషన్ వెలువరించడం జరిగింది. కావున పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరానికి , మరియు నాల్గవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులు ఐదవ తరగతికి అప్లై చేసుకోవడానికి అర్హత కలిగి ఉన్నారు, అప్లైచేయదలచినచేసుకోవలసినదిగా కోరుచున్నాము. అలాగే6,7,8,9,10,తరగతిలోమిగిలిపోయినటువంటి సీట్లను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయాలని నిర్ణయించింది. కావున, మిగిలినటువంటి పై తరగతులలో కూడా అప్లై చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము.

దరఖాస్తు చేసుకొనుటకు 20/01-2026 నుండి 19/02-2026తేదీలోపు మీదగ్గలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంపాఠశాలలో గాని లేదా నెట్ సెంటర్ నందు కూడా అప్లై చేసుకోగలరు. దాఖాస్తు చేసుకొనుటకు ఫీజు 100/-గా నిర్ణంచడం జరిగింది.

దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రములు

1)స్టూడెంట్ ఆధార్ కార్డు
2)తల్లిదండ్రులు ఆధార్ కార్డ్
3) ఆధార్ లింకుడ్ మొబైల్ నెంబర్
4)రేషన్ కార్డు.

పైన తెలిపిన పత్రములు తీసుకోని దరఖాస్తు చేసుకోవలసినదిగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం, (డీ) కారంపూడి, పల్నాడు జిల్లా. ప్రిన్సిపాల్ ఐ జానపాల్ గారు తెలియచేయడం జరిగింది.

## ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**నర్సరావుపేట, ఫిబ్రవరి 6:**





పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో బేవరేజ్ కార్పొరేషన్ కార్మికులతో కలిసి ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొనాలని శుక్రవారం ప్రచారం నిర్వహించడం జరిగింది.

అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల పైన కలిసికట్టుగా పనిచేయాలని, జాతీయ బ్యాంకులను కాపాడుకుందాం అని, అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పని గంటల రోజులను తగ్గించాలని, లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పునరుద్ధించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి రోడ్డ అంజిరెడ్డి, పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను, సైదా,కోయ శీను అన్ని బ్యాంకు నాయకులు కలిసి ప్రచార నిర్వహించి కరపత్రాలని అందజేయడం జరిగింది. ఫిబ్రవరి 12వ తేదీన ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుండి గాంధీ పార్క్ వరకు జరిగే ర్యాలీలో కార్మికులు, ఉద్యోగులు, రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించండి

### గంగమ్మ తల్లి జాతరకు అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి.







**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 6**

శుక్రవారం రోజు మధ్యాహ్నం మండలంలోని అనంతపురం గ్రామం నందు వెలసిన శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ఆలయ అధికారులు మరియు మండల టిడిపి నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వైభవంగా జరిగేటటువంటి శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతరకు ఎటువంటి అసౌకర్యాలు భక్తులకు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించాడు ముఖ్యంగా పోలీస్ శాఖ వారు బందోబస్తు విషయంలో రాజీ పడవద్దని తెలియజేశాడు ఆరోగ్య శాఖ వారు విద్యుత్ శాఖ వారు అప్రమత్తంగా ఉండాలని సూచించాడు భక్తులు తండోలుగా వచ్చేటటువంటి అవకాశం ఉన్నందువలన ప్రతి ఒక్కరూ తమ వంతు గంగమ్మకు సేవ చేసుకోవాలని కార్యకర్తలకు తెలియజేశాడు ..ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మదన్మోహన్ మరియు మండల స్థాయి అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు...

## రైతులందరు "రైతు యాప్" డౌన్ లోడ్ చేసుకోనీ ఈ సేవలను పొందండి.. ఏవో. రాజేశ్వరి

**గోకవరం. జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 6:**

మండలంలో ఉన్న రైతులందరూ, రైతులు వారికి. ఉన్న సర్వే నంబర్ లు వెబ్లాండ్ లో ఆధార్ తో లింక్ అయ్యి ఆధార్ తో లింక్ అయ్యిన ఫోన్ నెంబర్ కలిగి ఉంటే గూగుల్ ప్లే స్టోర్ నుండి రైతు యాప్ డౌన్ లోడ్ చేసుకుని ఈ క్రింది తెలిపిన సేవలు పొందవచ్చును. ఏవో. సూచించారు.మీ గ్రామంలో మీ పంటల సర్వే నంబర్ వారిగా ఈ పంట నమోదు అయ్యిన వివరాలు ( ఒకవేళ తప్పుగా నమోదు అయ్యి ఉంటే రైతు స్వయంగా చేసుకోవచ్చు (గ్రీవెన్స్ పెట్టుకోవచ్చు) .విధంగా డ్రోన్స్ ద్వారా పిచికారి కొరకు అర్జీ పెట్టుకోవచ్చు మండలం లో ఉన్న డ్రోన్ వివరాలు చూపిస్తాయి. మీ గ్రామంలో ఇంకా 11 అంకెల విశిష్ట సంఖ్య రాని రైతుల వివరాలు రైతు సేవా కేంద్ర సిబ్బంది మీ గ్రామ రైతుల గ్రూప్ లో పెడుతున్నారు. వారు వెంటనే రైతు సేవా కేంద్ర సిబ్బంది నీ సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకో కపోతే,వారికి పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీ భవ డబ్బులు, ఫిబ్రవరి






నెలలో జమ కావుఅని.రైతులంతా ఈ విషయాలు గమనించలనీ మండల వ్యవసాయ శాఖ అధికారిని పి. రాజేశ్వరి తెలియజేశారు.ఈ సారి ఈ పంటలో ఈ క్రింది కొత్త విషయాలు ఉన్నాయి. ప్రతి రైతు కి ఎవరి ఆధార్ కి ఫోన్ నెంబర్ లింక్ అయ్యింది వారికి "3" ఎస్ ఎం ఎస్ లు తెలుగులో వస్తాయి.ఆ మెసేజ్ లు వస్తేనే మీ ఈ పంట నమోదు పూర్తి అయినట్లు లెక్క.తెలియ వస్తుంది.ఒక వేళ ఏమైనా తేడాలు ఉంటే ఈ క్రింది తెలిపిన విధంగా రైతు యాప్ లో కూడా చెక్ చేసుకోవచ్చు అని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## "వైసీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ కు మద్దతు తెలిపిన పెంటపాడు మండల వైసిపి అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్"

**తాడేపల్లిగూడెం (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**

తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ని నియోజకవర్గ నలుమూలల నుండి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలుస్తూ తమ మద్దతు తెలియచేస్తున్నారు. వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం, పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ భాద్యతలు ఎవరికి అప్పగించినా వారి వెంట ఉంటామని తేల్చి చెపుతున్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు వైఎస్ఆర్సిపి పట్టణ మాజీ అధ్యక్షులు గుండుబోగుల నాగు, మాజీ ఏఎంసీ చైర్మన్ గుండుమోగుల వెంకటరమణ అలాగే పెంటపాడు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కై కైగాల శ్రీనివాస్ ఆకు తీగపాడు గ్రామం నుంచి సుమారు 100 మంది కార్యకర్తలు మరియు పెంటపాడు మండల వైసిపి నాయకులు తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసారు. శాలువాలు, గజమాలలతో సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కైగాల శ్రీనివాస్ మాట్లాడుతూ తామెప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసమే పనిచేసామన్నారు. మొదట



తోట గోపి ఇంచార్జి గా ఉన్నా, తరువాత కొట్టు సత్యనారాయణ ఇప్పుడు వడ్డి రఘురామ్ ఇంచార్జి లుగా ఉన్నారని పార్టీ ఎవరికి భాద్యతలు అప్పగించినా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామని తెలిపారు. పెంటపాడు మండలం తరపున తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని పెంటపాడు మండలం నుండి పార్టీ బలోపేతం కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటామని వెల్లడించారు.

ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ పార్టీలో ఉన్న ప్రతీ కార్యకర్తకు ఒకే అజెండా అని అది జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చూడడమే అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన భాద్యతలు అంతకరణ శుద్ధితో నిర్వహించి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయలన్నారు. ప్రతీ కార్యకర్త ఇక్కడ ఇంచార్జీ అన్నారు. ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు.

వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అందరు సమిష్టి గా పార్టీ విజయానికి కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల సర్పంచ్ భర్త వాకా సుబ్బారావు, వైఎస్ఆర్సిపి నాయకులు నిమ్మల పెద కాపు, వేరాబత్తుల సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీను,గాదె సాయి,

చీకటిమిల్లి నాగేష్,చింతాల నాగరాజు, దాసం బూరియ్య,ఆకుల శ్రీను, అలగంజి చిట్టిబాబు, గుండెపు కృష్ణ వేణి, బుద్దన చంటి తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరంలో నెల రోజుల పాటు 'స్వచ్ఛోత్సవ్'

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 6, జనసముద్రం న్యూస్:**

నగర ప్రజల సమిష్టి కృషితో స్వచ్ఛ రాజమహేంద్రవరం కలను సాకారం చేసుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరితో కలిసి రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'స్వచ్ఛోత్సవ్' గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరితో కలిసి రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'రాజమహేంద్రవరం స్వచ్ఛోత్సవ్' కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ మరియు బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు.

**ఈసందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ,** ఫిబ్రవరి 6 నుంచి మార్చి 6 వరకు నెల రోజులపాటు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ చేపట్టనున్న స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. నగర ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించే దిశగా వారానికో లక్ష్యాన్ని నిర్దేశించుకుని కార్యాచరణ రూపొందించడాన్ని ప్రశంసించారు. మొదటి వారం 'సంకల్ప్ సపథ్', రెండో వారం 'ప్లాస్టిక్ ఫ్రీ క్రూసేడ్', మూడో వారం 'ది యూత్ ఫర్ వేస్ట్ మూవ్‌మెంట్', నాల్గవ వారం



'ది శానిటేషన్ షీల్డ్ సిరీస్', ఐదవ వారం 'ది గ్రాండ్ ఫినాలే ఫెస్టివల్' కార్యక్రమాల ద్వారా స్వచ్ఛత ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు భాగస్వామ్యంతో విజయవంతం చేసేందుకుకలిసి అడుగులు వేయాలని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛోత్సవ్ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, నగర ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వేత్తలు, ఎన్ జీ వో లు సామాజిక బాధ్యతతో పాల్గొని రాజమహేంద్రవరం నగరాన్ని ఉత్తమ పరిశుభ్ర నగరంగా, పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంసి కమిషనర్ రాహుల్ మీనా, ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,నల్లమిల్లిరామకృష్ణారెడ్డి,వేగుళ్ల జోగేశ్వరరావు, బత్తుల బలరామకృష్ణ, జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ఆర్డీవోలు రాజమహేంద్రవరం కె. భాస్కర్ రెడ్డి (ఇంచార్జి), కొవ్వూరు రాణి సుస్మిత, ఎంహెచ్ఓ వినూత్నతో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న యనమల మదన్ మోహన్, షఫీ నాయక్ చంద్రశేఖర్ రెడ్డి, పవన్







**లక్కిరెడ్డిపల్లి జనసముద్రంన్యూస్ ఫిబ్రవరి 6**

కోనంపేటకుచెందినకార్తీక్‌కుమారునినామకరణం( వీఆర్వో వెంకోజి రావు మనవడు) కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షుడు మదన్మోహన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎస్ ఎండి సేఫినాయక్, మాజీ ఏఐసీసీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మండల జనసేన అధ్యక్షుడు పవన్ కుమార్ వీరందరూ బాబు ఆయురారోగ్యాలతో ఉంటూ భవిష్యత్తులో మంచి విద్యాబుద్ధులు కలిగి ఉండి అమ్మానాన్నలకు తాతకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు

ఈ కార్యక్రమంలో, కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, రజాక్, కావలి రమణ, చింతకుంటపల్లి బాబు, రామచంద్ర, డీలర్ అన్వర్ భాష, గంగయ్య,తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, ఐటీడీపీ అధ్యక్షుడు రౌతు శివశంకర్, సహదేవ, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పవర్ లిఫ్టింగ్ మరియు బెస్ట్ ఫిజిక్ లో ఎల్.బి.ఆర్.సి.ఇ విద్యార్థుల ప్రతిభ.

**మైలవరం ఫిబ్రవరి 6: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**



ఈ నెల 02-2-2026 మరియు 03-2-26న సెంట్ యాన్స్ కాలేజీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ , చీరాలలో జె .యన్ .టి.యు.కె సి జోన్ ఇంటర్ కాలేజ్ పవర్ లిఫ్టింగ్ (మెన్ &విమెన్) మరియు బెస్ట్ ఫిజిక్ టౌర్నమెంట్స్ నిర్వహిం,చడం జరిగింది. ఇందులో భాగంగా యల్.బి.ఆర్.సి.ఈ , ఈ .ఈ.ఈ విద్యార్థి ఎమ్ .సాగర్ బెస్ట్ ఫిజిక్ లో 60కేజీ ల విభాగాలలో గోల్డ్ మెడల్ మరియు 84+ లో డి.రామ్ కుమార్ కాంస్య పతకం సాధించారు . పవర్ లిఫ్టింగ్ పోటీలలో కె.కె.సిద్దార్ధ 66 కేజీ విభాగాలలో 420 కేజీ బరువు ఎత్తి రజత పతకం, టి.గోపి చశీద్ 74కేజీ విభాగాలలో 420 kg బరువు ఎత్తి రజత పతకం ,రేవంత్ కుమార్ 105 కేజీ ల విభాగాలలో 455 కేజీ ల బరువు ఎత్తి రజత పతకం, డి.రామ్ కుమార్ 120+ కేటగిరి లో 385 కేజీ ల బరువు ఎత్తి రజత పతకం సాధించారు.

ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థుల్నీ, వాళ్ళకి ట్రైనింగ్ ఇచ్చిన జిమ్ కోచ్ శ్రీ.బి.నటరాజ్ ను మరియు ఫిసికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డా.రాజ్ కుమార్ లను కళాశాల ప్రెసిడెంట్ .జి.శ్రీనివాస రెడ్డి ,ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావుగారు, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## ధవళేశ్వరంలో బి ఎస్ ఎన్ ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ ప్రారంభం


**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 6, జనసముద్రం న్యూస్ :**




స్థానిక BSNL టెలిఫోన్ ఎక్స్చేంజిలో నూతనంగా ఏర్పాటు చేసిన కస్టమర్ సర్వీస్ సెంటర్ ను రాజమండ్రి బి.ఎస్.ఎన్.ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల విజ్ఞప్తి మేరకు ఫ్రాంచైజీ భాగస్వామ్యంతో ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు త్వరలోనే మరిన్ని కేంద్రాలను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎన్.ఎల్ ఉన్నతాధికారులు విజయభాస్కర రెడ్డి, శైలజ, శ్రీనివాస్, ఫ్రాంచైజీ ప్రతినిధి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు దొరికిన పులి





**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 6, జనసముద్రం న్యూస్ :**

వారం రోజులుగా తూర్పుగోదావరి జిల్లాలో కంటిపై కునుకు లేకుండా చేస్తున్న పులి ఎట్టకేలకు మండపేట నియోజకవర్గం రాయవరం మండలం కూర్మాపురం గ్రామం నందు శుక్రవారం సాయంకాలం అటవీశాఖ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు.

కూర్మాపురంలో ఉదయం వరి చేరాల్లో ప్రవేశించి అత్యంత వేగంగా పరుగులు తీసిన పులి గ్రామంలో ఒక పాడుబడిన ఇంటిలో చేరి అత్యంత భయానకంగా గర్జించిన శబ్దాలు స్థానిక ప్రజలను భయాందోళనలకు గురి చేశాయి. ఈ నేపథ్యంలో పులి బయటకు వచ్చి ఒక పశువుల శాలలో చేరడాన్ని గమనించిన అటవీ శాఖ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అలాగే తూర్పుగోదావరి జిల్లా ప్రజానికం ఒక్కసారిగా ఊపిరి పీల్చుకుంది.

ఈ సందర్భంలో అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ చిక్కిన చిరుతను బోన్ లో బంధించి అటవీ ప్రాంతానికి తరలించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ దృశ్యాలను చిత్రీకరించడానికి స్థానిక ప్రజలు ఉత్సాహం చూపించారు.

పులిని చాకచక్యంగా అదుపులో తీసుకోవడంపై అడవి శాఖ అధికారులను జిల్లా ప్రజలు, పశువులరైతులు మరియు జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మావుళ్ళమ్మకు మూడు కిలోల వెండి, 10 లక్షల విరాళాన్ని ప్రకటించిన కంబాల



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 6, జనసముద్రం న్యూస్:**

సీతానగరం గ్రామదేవత శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి యొక్క జాతర మహోత్సవం సందర్భంగా రామసేన అధ్యక్షులు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాస్ భారీ విరాళాన్ని ప్రకటించారు. శుక్రవారం సీతానగరం మండలానికి చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాస్ ను కలవగా అమ్మవారి ఉత్సవాలకు గాను మూడు కిలోల వెండి మరియు 10 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో పెందుర్తి దేవదాసు, వలవల రాజా, కాండ్రుపు ముత్యాలు, పెందుర్తి అచ్చుయ్య, తదితర సభ్యులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## కస్తూర్భా గాంధీ బాలికల కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో మండిపల్లి హరితమ్మ

**అన్నమయ్య జిల్లా// చిన్నమండెం**
**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 6**

శుక్రవారం రోజు మధ్యాహ్నం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల నందు జరిగిన కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ .. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ కళాశాలలు కాలేజీలు దినదిన అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.. ఆడపిల్లలు బాగా చదువుకుని వాళ్ళ కాళ్ళ పైన వాళ్ళు నిలబడాలని స్వసక్తిగా బతికేటటువంటి సామర్థ్యాన్ని కలిగి ఉండాలని సూచించారు పిల్లలకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పాఠశాల వార్షికోత్సవ దినోత్సవ



శుభాకాంక్షలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మూగి రెడ్డప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు శివయ్య నాయుడు మరియు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు,



కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు...
ఈ సందర్భంగా కస్తూరిబా గాంధీ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు మంత్రిగారి సతీమణిని ఘనంగా సన్మానించారు..

## ఫ్లెక్సీని చించిన దుండగుల పై చర్యలు తీసుకోండి: బూసా రామాంజనేయులు

### మాచర్ల పట్టణ ఎస్హెచ్ఓకు వినతి పత్రం అందజేత

**జనసముద్రంన్యూస్, మాచర్ల, 6:**

తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ వ్యవహారం పై ప్రజలకు తెలియజేసే క్రమంలో మాచర్ల పట్టణం పార్క్ సెంటర్ వద్ద జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని దుండగులు గత రాత్రి చించి వేశారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజనేయులు ఫ్లెక్సీని చించిన గుర్తు తెలియని దుండగలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓకు వినతిపత్రం అందజేశారు.

**ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ..**

రాష్ట్ర వ్యాప్తంగా హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కథ ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ అయిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. లడ్డు కల్తీ వ్యవహారంపై తాము ప్రజలకు వాస్తవాలను తెలియజేసే క్రమంలో ఫ్లెక్సీని




ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
అయితే గత రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తాము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చించి వేయడం హేయమైన




చర్య అన్నారు. ఇలాంటి పిరికిపంద చర్యల గొప్పలు పడినదుండగులనుచట్టపరంగాశిక్షించాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.
పోలీసులు తక్షణమే గుర్తు తెలియని దుండగులను పట్టుకొని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.

## భక్తి రసామృతం భాగవతం

### - ప్రవచకు లు బ్రహ్మశ్రీ పాలేపు భరత శర్మ

**జనసముద్రం న్యూస్ కోహెడ ఫిబ్రవరి 6:**
**( కోహెడ ప్రసాదరావు)**

భాగవతం భక్తి రసామృతం తో కూడి ఉంటుందని భాగవత సప్తాహ ప్రవచకులు బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మ అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని శుక్రాతల్ (శుకస్థల్) లో శుక్రవారం నుండి ఏడు రోజుల పాటు జరిగే భాగవతసప్తాహం తొలి రోజున జరిగిన ప్రవచనములు ఆయన పై విధంగా చెప్పారు. హైదరాబాద్ కి చెందిన ఓం ప్రకాష్ గుప్తా పద్మా దంపతులు వారి తల్లి, తండ్రి కీర్తిశేషులు ప్రేమలాభాయ్- నరసింహులు గుప్తా జ్ఞాపకార్థం వారికి ఉన్నత గతులు కలగాలని భాగవత సప్తాహాన్ని నిర్వహిస్తున్నారు. పరీక్షిత్తు మహారాజు మోక్షాన్ని పొందేందుకు స్వయంగా భగవాన్ వ్యాస పుత్రుడైన శుక భగవానుడు భాగవతసప్తాహాన్ని ఈ పవిత్ర స్థలములో బోధించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఇట్టి పవిత్ర స్థలములో భాగవత సప్తహాన్ని నిర్వహించాలని సంకల్పించడంతో ఓం ప్రకాష్ గుప్తా బంధువులతో పాటు మంథని పట్టణానికి చెందిన గట్టు గీతా ఆధ్వర్యంలో మంథని ధర్మపురి, వేములవాడ, హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాల నుండి సుమారు 150మంది బ్రాహ్మణులు, వైశ్యులు, భగవత్ భక్తులు తరలివచ్చారు. ధర్మపురి పట్టణానికి



చెందిన బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మ చక్కటి వ్యాఖ్యానముతో పాటు భక్తి రససారముగా భాగవత సప్తాహాన్ని ప్రారంభించారు. భక్తి రసముతో సాగిన ప్రవచనం శ్రోతల హృదయాల్లో భక్తి భావం పెంపొందించింది. భాగవత సప్తాహ ప్రవచనం శ్రోతలను ఆకట్టుకున్నది. అలాగే ఋగ్వేద పండితులైన హరీష్ జోషి భాగవత సప్తాహ పారాయణాన్ని సైతం కొని సాగించారు. అలాగే ఇక్కడి సంస్కృత పాఠశాలలోని విద్యార్థుల చేత భాగవత సప్తాహాన్ని ఆస్వాదించడానికి వచ్చిన భక్తులు చాలామంది తమ తమ పితృదేవతలకు ఉన్నత గతులు కలగాలని కాంక్షిస్తూ భాగవత సప్తాహాన్ని పారాయణం చేయించారు. తెలంగాణకు చెందిన పలు ప్రాంతాల నుండి హాజరైన భక్తులు



ఇక్కడి అతి శీతలతను తట్టుకొని భాగవత సప్తాహ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.
ఈ ప్రాంతంలో స్వయంగా సుఖ దేవుడు పరీక్షిత్తు మహారాజుకు భాగవత సప్తాహాన్ని బోధించి ఆయనకు ఉన్నత గతులు కలిగేలా చేయటం వల్ల ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందింది . ఈ క్షేత్రంలో భాగవత సప్తాహాన్ని ప్రవచనం చేసినా, విన్నా, హాజరైన అలాంటి ఫలితం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ కోవలో పవిత్ర శుఖస్థల్ క్షేత్రంలో భాగవత సప్తాహ పారాయణాన్ని నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం అవుతుంది. ఇక్కడికి హాజరైన భక్తులు భక్తి గీతాలతో ఈ ప్రాంతం మారురోగింది.




## 2025లో ఉత్తమ పనితీరు: ఏలూరు జిల్లాలో

### చింతలపూడి పోలీస్ స్టేషన్‌కు 4వ స్థానం

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఫిబ్రవరి06**

ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 38 పోలీస్ స్టేషన్లలో, 2025 సంవత్సరానికి గాను ఉత్తమ పనితీరు కనబరిచిన పోలీస్ స్టేషన్ల జాబితాలో చింతలపూడి పోలీస్ స్టేషన్ 4వ స్థానాన్ని దక్కించుకుంది.




నేరాల నియంత్రణ, కేసుల పరిష్కారం, ప్రజలతో మైత్రి పోలీసింగ్, శాంతి భద్రతల పరిరక్షణ వంటి అంశాల్లో చింతలపూడి పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది విశేష ప్రతిభ చూపినట్లు జిల్లా పోలీస్ శాఖ ప్రకటించింది.
ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ, సత్వర స్పందనతో పాటు నాణ్యమైన దర్యాప్తు విధానాలను అమలు చేయడంలో చింతలపూడి పోలీసులు ముందంజలో నిలిచారని ఉన్నతాధికారులు ప్రశంసించారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు శాంతియుత వాతావరణాన్ని కాపాడడంలో పోలీస్ సిబ్బంది చేసిన కృషి ఈ ర్యాంకింగ్ ద్వారా స్పష్టమైంది.
ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కూడా చింతలపూడి పోలీస్ స్టేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.
2025 సంవత్సరంలో ఈ ఘనత సాధించడం చింతలపూడి పోలీస్ స్టేషన్‌కు గర్వకారణంగా నిలిచింది.

## ఇనుగంటి వారి పేట గ్రామపంచాయతీ నందు ఎంపీడీవో ఆకస్మికతనికి




**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం,**
**సీతానగరం మండలం, జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలం ఇనుగంటివారిపేట గ్రామం నందు శుక్రవారం ఎంపీడీవో ఎం భారతి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులను పరిశీలించడం జరిగిందని, ఇటీవల గ్రామంలో నీటి సమస్యపై ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులపై గ్రామస్తులు మరియు పంచాయతీ అధికారులతో కలిసి చర్చించి సమస్యను గుర్తించడం జరిగిందని, త్వరలోనే వాటర్ ట్యాంకును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేఖ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని బలోపేతం చేస్తా కైగాల శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

తాడేపల్లిగూడెం రూరల్ మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు నార్ని రవికాంత్ నాగుఅనారోగ్యంతో బాధపడుతున్నారు అని తెలుసుకొని తాడేపల్లిగూడెం వైసీపీ ఇన్చార్జ్ వడ్డే రఘురాం నాయుడువారిని పరామర్శించి వారి కుటుంబనికి ధైర్యం చెప్పారు.



ఈ సందర్భంగా రఘురాం నాయుడు మాట్లాడుతూ తొందరగా కోరుకొని పార్టీకి సేవలందించాలని నా యొక్క ఆశీస్సులు ఎప్పుడూ నిండుగా మెండుగా మీకు ఉంటాయని ధైర్యం చెప్పారు పార్టీ ఎప్పుడు మీ కష్టకాలంలో ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలోవైసీపీ సీనియర్ నాయకులు
గుండుమొగుల బలుసులరావు, ఎంపీటీసీ సభ్యులు మార్లపూడి సుబ్బారావు, చిట్టూరి బాపన్న, కందేల్లి రాజేష్, పొనుకుమాటి శ్యామ్,ర్యాలీ తాతారావు,ు. సత్యనారాయణ,గెడ్డం శేఖర్, నాగన్న, +. సతీష్, ఖ. సతీష్, ఖ.వెంకన్న,,దారపు రెడ్డి శ్రీనివాస్, నార్ని ఎంపిటిసి సభ్యులు నార్ని శంకర్రావు,కవులూరి వెంకన్న,మాకిరెడ్డి వెంకటేష్ రెడ్డి,రెడ్డి రమేష్, రెడ్డి దొరబాబు, పాలూరి దొరబాబు,నారాయణ గారు (ఙ=), కలిసేట్టి తాతారావు, రాజా త్రినాథ్ ,పట్నాల గణపతి , కిరణ్ రెడ్డి , బూడి ప్రసాద్, తానేటి అజయ్, గోపి, జానీ ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న 5గురు అరెస్ట్

- రూ18,600 నగదు, 5మొబైల్ ఫోన్లు స్వాధీనం
- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర, పురుషోత్తం**
**ఫిబ్రవరి 06,( జన సముద్రం న్యూస్):-**

కూల్చారం మండలంలోని రాంపూర్ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి 5గురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు.
విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంపూర్ అటవీ ప్రాంతం లో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి చేశారు. ఈ దాడిలో 5గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ18.600 నగదు మరియు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.
అరెస్టయిన వారు బోలా శేఖర్, కత శ్రీనివాస్, మస్కరి శ్రీశైలం,గుమ్మడి సురేష్, మ్యాకల యాదగిరి పోలీసులు గుర్తించారు. వారిని కూల్చారం పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి చర్యల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తప్పు మార్గాలు ఎంచుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి మీకు అనవసరం :

### కొప్పుల గోపి(టీడీపీ మాచర్ల నెహ్రూనగర్ యూత్)

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 6:**



వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు విషయంలో సానుభూతి చూపించే వైసిపి వారికి మరియు వైసిపి ముసుగు వేసుకున్న కొంతమంది వై(కాపు)లను సూటిగా అడుగుతున్నాను, సమాధానం చెప్పండని టీడీపీ మాచర్ల నెహ్రూనగర్ యూత్ కొప్పుల గోపి అన్నారు.
పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి వారి భార్యల గురించి, నీచాతి నీచంగా జగన్ రెడ్డి మాట్లాడినప్పుడు,
ఇదే జోగి రమేష్ పవన్ కళ్యాణ్ ని పిచ్చికుక్క అంటూ తిట్టినప్పుడు,
ద్వారంపూడి చంద్రశేఖర్ కాపు మహిళల మీద దాడి చేసినప్పుడు,
పోసాని కృష్ణ మురళి లాంటి వాళ్లు పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులు, పిల్లల మీద సైతం నీచంగా మాట్లాడినప్పుడు, బోరుగడ్డ అనిల్, రోజా రెడ్డి ఇలా ఎంతోమంది వైసిపి నాయకులు దారుణంగా మాట్లాడినప్పుడు అప్పుడు గుర్తుకు రాని కులం ఇప్పుడు కేవలం అంబటి విషయములో మాత్రమే ఎందుకు గుర్తుకువస్తుంది. మీరు వెనకేసుకొస్తున్న వ్యక్తులు ఆనాడు కనీసం ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పగలరా? అని గోపి అన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram